కరీంనగర్ వార్త
గురువారం 12, జనవరి 2023 16 పేజీలు

## గోదాదేవి రంగనాథుల కళ్యాణం



2లో...

# కొత్త పట్టాదారులకు నిరాశే!

**రైతుబంధు పోర్టల్ తెరుచుకోక అందని పెట్టుబడి సాయం**

**పోర్టల్ కోసం రైతుల ఎదురు చూపులు**

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** గత వానాకాలంలో పంటలు సాగు చేసిన తరువాత జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ భూములు అమ్మకం, కొనుగోలు చేసిన వారు, గతంలో దరఖాస్తు చేసుకోని వారికి, కొత్తగా పట్టాదారు పాసుస్తకాలు పొందిన రైతులకు పెట్టుబడి సాయం అందడం లేదు. భూమి హక్కులు మారడం, వారసత్వంగా పట్టా మరొకరి పేరు మీదకు వచ్చిన చోట రైతుబంధు పంపిణీపై స్పష్టత కొరవడింది. పాస్‌పుస్తకాలు పొందిన రైతుల నుంచి క్షేత్రస్థాయి వ్యవసాయాధికారులు దరఖాస్తులు తీసుకుంటున్నారు. అనంతరం పోర్టల్‌లో వీరి వివరాలు నమోదు చేయాల్సి ఉండగా పోర్టల్ తెరుచుకోక నమోదు ప్రక్రియలో జాప్యం జరుగుతుండడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు.



2లో...

## కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయాలి

**- కంటి వెలుగు క్యాంపులను జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఆకస్మికంగా తనిఖీ చేయాలి**

**- రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

జిల్లాలో ఈ నెల 18 నుంచి నిర్వహించే రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. బుధవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వెలుగు అవగాహన సదస్సులో పాల్గొని ప్రజాప్రతినిధులు, అధికారులకు కంటి వెలుగు సమర్థవంతంగా నిర్వహించడంపై అవగాహన కల్పించారు.



2వ పేజీలో...

## ఆత్మ విశ్వాసంతో చదివితే విజయం మీ స్వంతం

**- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**



**వేములవాడ, ప్రభాతవార్త:** ఆత్మవిశ్వాసంతో చదివితే విజయం మీ స్వంతం అవుతుందని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థుల కొరకై ఏర్పాటు చేసిన ఉచిత స్టడీ హాల్‌ను బుధవారం ఎస్పీ ప్రారంభించారు.

2లో...

## ఈ నెలాఖరులోగా మూలవాగు బండ్ నిర్మాణం

# త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణం మూలవాగు మీద నిర్మిస్తున్న బండ్ నిర్మాణం పనులు వేగవంతం చేసి ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ వేములవాడ పట్టణంలో పర్యటించి పలు అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. 63 లక్షల రూపాయలతో, 4 మీటర్ల వెడల్పుతో బ్రిడ్జి మొదలు నుండి బస్టాండ్ వెనుక వైపు 210 మీటర్లు, బ్రిడ్జి చివర నుండి వైకుంఠం ధామం వైపు 330 మీటర్ల మేర నిర్మిస్తున్న బండ్ నిర్మాణంలో వేగం పెంచాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.



2లో..

# కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరికీ కంటి పరీక్షలు నిర్వహించి, దృష్టి లోపంతో బాధ పడుతున్న వారిని గుర్తించి, వారి కళ్లల్లో వెలుగు నింపాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమం తీసుకొచ్చిందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఆలోచించని విధంగా గ్రామీణ ప్రజల చిన్న చిన్న సమస్యల పరిష్కారానికి సిఎం కెసిఆర్ చర్యలు తీసుకుంటున్నారని, ఓ ప్రముఖ సంస్థ నివేదిక ప్రకారం ప్రపచంలో ఉన్న దృష్టిలో సమస్యలతో 50శాతం మేరకు భారతదేశంలో ఉన్నాయని, ప్రజలు అధికంగా నిర్లక్ష్య ధోరణి కారణంగా సమస్య తీవ్రతరం అయ్యే వరకు తెలియదని మంత్రి తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణ సమయంలో జిల్లా కలెక్టర్, జడ్పి చైర్మన్, ఉన్నతాధికారులు నిరంతరం క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు ప్రతి రోజూ కంటి వెలుగు శిబిరాలలో పాల్గొనాలని మంత్రిని కోరారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ అంధత్వ నివారణ కోసం





కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమం ప్రభుత్వం మలలు చేస్తుందని, 18 సంవత్సరాల నిండిన వంద శాతం జనాభాకు కంటి వెలుగు కింద పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని అన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్, డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసి రోజూ వారి కంటి వెలుగు కార్యక్రమాల పర్యవేక్షణ చేస్తామని కల్టెర్ తెలిపారు. అనంతరం జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేతకాని, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, జడ్పిటిసిలు, ఎంపిపిలు, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ కమీషనర్‌లు, ఎంపిడిఓలు, మండల ప్రత్యేకాధికారులు, కంటి వెలుగు మెడికల్ అధికారులు పాల్గొన్నారు.

# గోదాదేవి రంగనాథుల కళ్యాణం



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:** మండలంలోని జోగిన్‌పల్లి గ్రామ శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి అలయంలో గోదాదేవి రంగనాథుల కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు సమక్షంలో ప్రత్యేక పూజలు, వివిధ కార్యక్రమాలు, కొనసాగాయి,భక్తులు పాల్గొని కళ్యాణం తిలకించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుంపల నర్సురాజయ్య, అర్చుకులు కళ్యాణచారి,భక్తులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పర్యటనలో భాగంగా పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు

- జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్

**మహబూబాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నేడు మహబూబాబాద్ జిల్లా రానున్న నేపథ్యంలో భాగంగా పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన కలెక్టర్ కార్యాలయ ప్రారంభోత్సవానికి, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి సిఎం కేసిఆర్ రానున్న సందర్భంగా ముగ్గురు ఎస్పీలు, నలుగురు అదనపు ఎస్పీలు, 17 మంది డిఎస్పీలు, 63 మంది సిఐలు, 160 మంది ఎస్ఐలు, మొత్తం 1600 మంది పోలీసు అధికారులు, సిబ్బందులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. అదేవిధంగా ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో కలెక్టరేట్, పార్కింగ్ స్థలం, హెలిఫ్యాడ్ నిలిపే స్థలం తదితర ప్రాంతాలను పర్యవేక్షణ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీలు, డిఎస్పీలు, సిఐలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెలాఖరులోగా మూలవాగు బండ్ నిర్మాణం పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...

నిర్మాణ పనుల్లో ఎందుకు జాప్యం చేస్తున్నారని కాంట్రాక్టర్‌ను ప్రశ్నించారు. లేయర్ నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే వాకింగ్ ట్రాక్, గ్రాస్, బెంచ్‌లు, చెట్లు, ఫెన్సింగ్‌తో సుందరీకరణ పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ వేములవాడ పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహం ఆధునికీకరణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. 25 లక్షల రూపాయలతో చేపడుతున్న ఈ ఆధునికీకరణ పనుల్లో ఇప్పటికే కిచెన్, డైనింగ్ హాల్, బ్యాడ్మింటన్ కోర్టు పూర్తయ్యాయని, ప్రస్తుతం డార్మెట్రీ, లైబ్రరీ నిర్మాణ పనులు ప్రగతిలో ఉన్నాయని కలెక్టర్‌కు పంచాయతీరాజ్ ఈఈ సూర్య ప్రకాష్ వివరించారు. మహాశివరాత్రిలోగా ప్రగతిలో ఉన్న పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థినిలతో మాట్లాడి వసతి గృహంలో సౌకర్యాలు సంతృప్తికరంగా ఉన్నాయా లేదా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చివరగా చామకుంట వద్ద 2 కోట్ల 71 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న వెజ్ మార్కెట్ పనులు పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచి, మహాశివరాత్రికల్లా ప్రారంభం చేసేలా పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే



బస్తీ దవాఖాన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్శనలో ఆర్డీవో పవన్ కుమార్, నీటి పారుదలశాఖ ఈఈ అమరేందర్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ సూర్య ప్రకాష్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఎస్సీ సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి మోహన్‌రెడ్డి, తహసీల్దార్ రాజు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నడికూడలో బీజేపి ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్ష

**నడికూడప్రభాతవార్త:** నడికూడ మండల కేంద్రంలో బీజేపి పార్టీ నడికూడ మండల అద్యక్షుడు గోగుల రాజిరెడ్డి అద్యక్షతన రైతు నిరసన దీక్ష చేపట్టారు.గత సంవత్సరం నడికూడ పరకాల మండలాల గ్రామాల్లో అకాల వడగండ్ల వర్షాలు పడి పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయినందున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తామని సంవత్సరం గడిచినా ఇప్పటి వరకు రైతులకు ఎటువంటి నష్టపరిహారం చెల్లించనందున నష్టపోయిన రైతులకు వెంటనే ఎకరాకు లక్ష రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి జిల్లా అద్యక్షురాలు రావు పద్మ,నియోజక వర్గ ఇంచార్జ్ విజయచందర్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి,సిరంగి సంతోష్‌కుమార్ గుజ్జ సత్యనారాయణ రావు పాల్గొని మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడి రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు రైతుల అబివృద్ధి కోసం అనేక సబ్సిటలు ప్రవేశపెడుతుంటే అబద్దపు మాటలతో రైతులను మోసం చేస్తూ ఎన్నికల్లో గెలిచే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు.గత సంవత్సరం నడికూడ మండల పరిదిలోని గ్రామాల్లో వడగండ్ల అకాల వర్షంతో పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారు.సీఎం కేసీఆర్ వచ్చి రైతులను ఆదుకుంటారని రైతులు ఆశపడ్డారని కాని మంత్రుల బృందం చోటా మూటా నాయకులు వచ్చి పంటలను పరిశీలించి వెంటనే రైతులకు సహాయం చేస్తామని చెప్పి వెళ్ళిపోయారని ఈ రోజు వరకు సంవత్సరం గడిచినా ఇప్పటి వరకు రైతులకు పరిహారం అందలేదన్నారు.ప్రధాన మంత్రి నరేంద్రమోడి ప్రవేశపెట్టిన ఫసల్ భీమా కనుక సీఎం కేసీఆర్ అమలు చేసి ఉంటే రైతులకు ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు.స్థానిక ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డికి రైతుల భాదలు పట్టవా అని ప్రశ్నించారు.రైతుల కోసం భాదపడుతున్నట్లు నటించారని విమర్శించారు.ఇప్పటి వరకు తన నియోజక వర్గంలో ఏ ఒక్క రైతుకు నష్టపరిహారం అందించకుండా రైతులను ఓట్లు ఎలా అడుగుతారని అన్నారు.నష్టపరిహారం చెల్లించకుండా రైతులను ఓటు అడిగే నైతిక హాక్కు బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి లేదని అన్నారు.ఈ రైతుల నిరసన దీక్ష ఎమ్మెల్యే అడ్డుకునేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా నిరసన ఆగలేదని శిభిరాలు ఏర్పాటు చేసుకుని నిరసన చేపడుతామని హెచ్చరించారు.బీజేపి ఒక కార్యక్రమంగా తీసుకొని మండల,జి ల్లా అధికారులకు మెమొరాంగం ఇచ్చామని ప్రభుత్వం కేవలం 5 వేల రూపాయల నష్టపరిహారం ప్రభుత్వం ప్రకటించిందన్నారు.దీనికి జీవో కూడా లేదన్నారు. మీము డిమాండ్ చేసినట్టుగా ఒక ఎకరాకు మిర్చి రైతులకు లక్ష రూపాయలు, మక్క,ఇతర పంటలకు యాబై వేల రూపాయలు రైతులకు చెల్లించాలని బీజేపిడిమాండ్ చేస్తున్నామన్నారు. నాయకులు గురుప్రసాద్, రామన్న, జయంత్‌లాల్, మేఘనాథ్, బిక్షపతి, పుట్ట రవిందర్, మల్లారెడ్డి,మహేందర్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, సంఘ పురుషోత్తం బీజేపి నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ఆత్మ విశ్వాసంతో చదివితే విజయం మీ స్వంతం

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగాల కోసం ఫిజికల్ శిక్షన పూర్తి చేసుకొని మెయిన్స్‌కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి చదివి పోలీసు ఉద్యోగం పొందాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి పోలీసుశాఖ తరపున అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. పోలీస్ ఈవెంట్స్‌లో క్వాలిఫై అయిన అభ్యర్థులు చదువుకోడానికి ఉచిత స్టడీ హాల్‌ను ఏర్పాటు చేసి అభ్యర్థులను ప్రోత్సహిస్తున ౖ వేములవాడ డీఎస్పీని అభినందించారు. వేములవాడ అర్బన్ మరియు రూరల్ అభ్యర్థులకు మెయిన్స్‌కు అర్హత సాధించేందుకు కృషిచేసిన వేములవాడ రూరల్ కానిస్టేబుల్ రాజశేఖర్‌ను అభినందించారు. ఈ ఉచిత స్టడీ హాల్ వసతి కోసం ఉచితంగా హాల్ ఇచ్చిన సత్యంరెడ్డిని కూడా అభినందించారు. అనంతరం డీఎస్పీ కార్యక్రమంలో పోలీసు సిబ్బందికి ఏర్పాటు చేసిన రెండు బ్యారెక్స్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేష్, భన్సీలాల్, ఎస్ఐలు, సిబ్బంది, వార్డు కౌన్సిలర్ మారం కుమార్, సత్యంరెడ్డి, కొండ శేఖర్, శిక్షణ అభ్యర్థులు పాల్గొన్నారు.



# కొత్త పట్టాదారులకు నిరాశే

మొదటి పేజీ తరువాయి...

పెట్టుబడి సాయం పంపిణీకి ప్రభుత్వం ప్రత్యేకంగా రైతుబంధు పోర్టల్‌ను రూపొందించింది. గతంలో రెవిన్యూ శాఖ అధికారులు ఇచ్చిన సమాచారంతో నేరుగా రైతుల వివరాలు నమోదు చేసి వాటి ఆధారంగా బ్యాంకు ఖాతాల్లో రైతుబంధు పంట పెట్టుబడి సాయాన్ని జమ చేసేవారు. కానీ గత సంవత్సరం నుండి కొత్త పాస్ పుస్తకాలు వచ్చిన వారి వివరాలను ఏఈవోలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ట్యాబ్‌లలో నమోదు చేస్తున్నారు. పెట్టుబడి సాయం చేసే పంపిణీ చేయడానికి సుమారు 15 రోజుల ముందు వరకు కొత్తగా యాజమాన్య హక్కులు పొందిన రైతుల వివరాలను వీరే నమోదు చేసేవారు. ప్రస్తుతం అలా చేయడానికి వీల్లేకుండా సైట్ తెరుచుకోకుండా ప్రభుత్వం నిబంధనలు విధించింది. దీంతో హక్కుల మార్పిడి వివరాలు సవరణలు, మార్పులు, చేర్పులు చేసేందుకు అవకాశం లేకుండా చేయడంతో రైతులకు నిరాశే మిగిలింది. 2022 డిసెంబర్ 28 నుండి ఎకరం విస్తీర్ణంతో మొదలై రోజుకు ఎకరం చొప్పున పెంచుతూ రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయాన్ని జమ చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా కొత్తగా హక్కులు పొందిన వారి నుండి ధరఖాస్తులు స్వీకరిస్తున్నప్పటికీ పోర్టల్ తెరుచుకోకపోవడం వల్లే వివరాలు నమోదు చేయడం లేదని ఏఈవోలు చెబుతున్నారు. ఇప్పటికే ఎకరం, రెండు, మూడు ఎకరాలున్న వారికి జమ చేయగా కొత్త పట్టాదారులకు ఎప్పుడు పంపిణీ చేస్తారన్న దానిపై స్పష్టటత లేదు ఈ విషయమై సంబంధిత అధికారులను చరవాణిలో వివరణ కోరగా ప్రస్తుతం పోర్టల్ ప్రక్రియ నిలిచిపోయిందని, సైట్ తెరుచుకోగానే వెంటనే వివరాలను నమోదు చేస్తామని తెలిపారు.

# గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం

**- ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లిలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని 27, 28వ వార్డుల్లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో పాల్గొని వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ సర్కారు, రాష్ట్రంలో కెసిఆర్ సర్కార్లు పూర్తిగా విఫలం అయ్యాయని అన్నారు. అభివృద్ధి దేశంలో, రాష్ట్రంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారయ్యిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధే తప్ప దేశంలో మోడీ, రాష్ట్రంలో కెసిఆర్ చేసిందేమీ లేదని అన్నారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్‌తోనే జనరంజకమైన పాలన సాగుతుందని, అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. రానున్న రోజుల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం ద్వారా తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పి.సత్య నారాయణ రెడ్డి, వేముల రాంమూర్తి, తూముల సుభాష్, నూగిల్ల మల్లయ్య, సయ్యుద్ మస్రత్, భూతగడ్డ సంపత్, భూషనవేన సురేష్ గౌడ్, కట్కూరి సుధాకర్ రెడ్డి, తాండూరి శ్రీమాన్, ఈర్ల స్వరూప, బొంకూరి అవినాస్ తదితరులున్నారు.

## మధ్యహ్నా భోజనం తయారీలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు

**-ఎంఈవో దూస రఘుపతి**

కోనరావుపేట, ప్రభాతవార్త



విద్యార్థులకు అందించే మధ్యహ్నా భోజనం తయారీలో నిర్వహకులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని మండల విద్యాధికారి దూస రఘుపతి అన్నారు. బుధ వారం కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని మధ్యహ్నా భోజనం తయారీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలన్నారు. తాజాగా ఉన్న కూరగాయలతో వంటకాలు చేపట్టాలన్నారు. తాగే నీరు కూడా ప్యూరి ఫైడ్ నీటిని అందించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు నీటి పరీక్షలు చేసి, విద్యార్థులకు అందించాలన్నారు.ఆయన వెంటన హెచ్ఎం సత్తు రవీందర్ ఉన్నారు.

## ముప్పిరితోట సెక్రటరీ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

ఎలిగేడు,ప్రభాతవార్త :

భారత పార్లమెంటులో ఆమోదం పొందిన సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామ సెక్రెటరీ ఎండి ఆహ్మద్ పై చర్యలు తీసుకోవాలని ముప్పిరితోట గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచి కందుల కొమురయ్య బుధవారం ఎలిగేడు ఎంపీడీవో శ్రీనివాసమూర్తికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. 2022 డిసెంబర్ 6న గ్రామపంచాయతీకి వచ్చిన నిధులు రికార్డులు కావాలని సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసి నెల రోజులు దాటిన పొంతన లేని సమాధానాలు చెబుతూ కాలయాపన చేస్తున్నాడని ఫిర్యాదులు పేర్కొన్నారు.గ్రామపంచాయతీలో ఉండవలసిన రికార్డులు జిల్లా పంచాయతీ అధికారి ఎలిగేడు ఎంపీడీవో శ్రీనివాసమూర్తి తీసుకెళ్లాడాని తప్పుడు సమాచారం చెబుతున్నాడని గ్రామపంచాయతీలో జరిగిన అక్రమాలు బయటపడతాయని భయంతో ఓపై అధికారి అండదండలతో సెక్రెటరీ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని గ్రామపంచాయతీకి వచ్చిన అభివృద్ధి నిధులు పనుల వివరాలు ఆర్థిక లావాదేవీలు ఇప్పించి సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేసిన సెక్రెటరీ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న జడ్పి చైర్మన్

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ఒడేడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పూదరి మహేందర్ తండ్రి లింగయ్య బుధవారం మృతి చెందాడు. ఈ మేరకు గ్రామంలో నిర్వహించిన అంతిమయాత్రలో పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ పాల్గొని పూదరి మహేందర్‌ను ఓదార్చారు. లింగయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్దే ప్రత్యేక ద్యేయం

రామడుగు ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ప్రభుత్వ ద్యేయమని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలో 22 లక్షలతో నిర్మించిన రైతు వేదిక భవనాన్ని బుధవారం ప్రారంభించారు. అనంతరం షానగర్ వెదిర గ్రామాల్లో 20 లక్షలతో నిర్మించ తలపెట్టిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులైన సిసి రోడ్లు వైకుంఠదామం తదితర వంటి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కలిగేటి కవిత, సర్పంచ్‌లు రమేష్, కవిత, సంగీత, ఎంపిటిసిలుమహేందర్ రెడ్డి, అనిల్‌కుమార్, మార్కెట్ కమిటి చైర్మెన్ తిరుపతి, గంట్ల జితేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## లాలపల్లిలో శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

ఎలిగేడు,ప్రభాతవార్త :




ఎలిగేడు మండలం లాలపల్లె గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్స వాలు శనివారం ప్రారంభమవుతాయని మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ గుర్రం మల్లారెడ్డి తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ శనివారం దిష్టికుంబ కార్యక్రమం సోమవారం లగ్నపట్నం బుధవారం నాగవెల్లి పట్నం కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్స వాలకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అంగన్‌వాడి టీచరులకు ఆశా కార్యకర్తలకు,శిక్షణ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని మోహన్‌రావుపేట శ్రీరామ పంక్షన్ హాల్‌లో ఐఎల్‌ఎ మాడ్యూల్స్ పై 11నుండి 14వరకు అంగన్‌వాడి టీచర్లు,ఆశా కార్యకర్తలకు, శిక్షణ తరుగతలు నిర్వహించునట్లు సీడిపీఓ తిరుమలదేవి తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బలహీన నవజాత,అనారోగ్యంతో ఉన్న శిశువులను గుర్తించి వారికి సరైనా సమయంలో అహారం అందించేల చర్యలు తీసుకొవాలని సూచించారు.అలాగే పలు అంశాలపై అవగాహణ కల్పించారు. ఈ కార్య క్రమంలో అంగన్‌వాడి సూపర్‌వైజర్స్ షమీనాసుల్తాన, షైనీమాథ్యూ, పోషణ్ అభియాన్ కో ఆర్డినేటర్ మహేంధర్,అంగన్‌వాడి టీచర్లు, అశావర్కులు పాల్గోన్నారు.

## నేరాలు-దారుణాలు



## వాలీబాల్ క్రీడకారులకు జెర్సీల అందజేత

కోనరావుపేట,ప్రభావార్త



కోనరావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన వాలీబాల్ క్రీడకారులకు నూతన జెర్సీలను ప్రముఖ న్యాయవాది కీసరి శ్రీనివాస్ అందజేశారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడల పట్ల ఆసక్తి చూపాలన్నారు. క్రీడలతోనే మానసిక ఉల్లాసంతో పాటు దేహాదారుడ్యం పెంపోందించుకోవచ్చన్నారు. క్రీడలతో మంచి స్నేహిపూర్వక వాతావరణ గ్రామాల్లో నెలకొంటుందున్నారు. క్రీడలతో యువకులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉంటుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వం క్రీడలకు ప్రొత్స హం అందించడంతో పాటు ప్రతి గ్రామంలో క్రీడాప్రాంగణం ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. యువకులు మరింతా క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగరాజు,మాజీ ఎంపీటీసీ రవీందర్‌గౌడ్, క్రీడకారులు ఉన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

చొప్పదండి ప్రభాతవార్త:




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ కమీషనర్ శాంతికుమార్ అన్నారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వార్డుల వారిగా కంటివెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. క్యాంపుకు వచ్చే వారు ఆదార్‌కార్డు, వ్యక్తిగత ఫోన్ నెంబరును వెంట తీసుకుని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటివెలుగు ప్రత్యేకాధికారి రాంబాబు, వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్, సిహెచ్ఒ ప్రసాద్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, మాడూరి శ్రీనివాస్, జూనియర్ సహాయకులు శ్రీదర్, అంజయ్య, లలిత, మున్సిపల్ సిబ్బంది పాల్గోన్నారు.


## ముప్పిరితోట సెక్రటరీ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

ఎలిగేడు,ప్రభాతవార్త :

భారత పార్లమెంటులో ఆమోదం పొందిన సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామ సెక్రెటరీ ఎండి ఆహ్మద్ పై చర్యలు తీసుకోవాలని ముప్పిరితోట గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచి కందుల కొమురయ్య బుధవారం ఎలిగేడు ఎంపీడీవో శ్రీనివాసమూర్తికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. 2022 డిసెంబర్ 6న గ్రామపంచాయతీకి వచ్చిన నిధులు రికార్డులు కావాలని సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసి నెల రోజులు దాటిన పొంతన లేని సమాధానాలు చెబుతూ కాలయాపన చేస్తున్నాడని ఫిర్యాదులు పేర్కొన్నారు.గ్రామపంచాయతీలో ఉండవలసిన రికార్డులు జిల్లా పంచాయతీ అధికారి ఎలిగేడు ఎంపీడీవో శ్రీనివాసమూర్తి తీసుకెళ్లాడాని తప్పుడు సమాచారం చెబుతున్నాడని గ్రామపంచాయతీలో జరిగిన అక్రమాలు బయటపడతాయని భయంతో ఓపై అధికారి అండదండలతో సెక్రెటరీ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని గ్రామపంచాయతీకి వచ్చిన అభివృద్ధి నిధులు పనుల వివరాలు ఆర్థిక లావాదేవీలు ఇప్పించి సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేసిన సెక్రెటరీ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

# అతని అక్షరాలు, ఎగసి పడిన అగ్ని జ్వాలలు

**అలిశెట్టి ప్రభాకర్ జయంతి వర్ధంతి నేడు**

కొడిమ్యాల ప్రభాత వార్త:

అతను వ్రాసిన అక్షరాలు ఎగసి పడిన అగ్ని జ్వాలలు అతను వ్రాసిన ప్రతి అక్షరం తన జీవితంలో నుండి వచ్చినవే తన ఆలోచనల నుండి ఎన్నో కవితల రూపంలో అందించి చైతన్య పరిచినవే ప్రతి కవిత ప్రత్యేకతను సంతరించు కున్నదే తనదైన శైలిలో కవితలు వ్రాస్తూ జీవితాల్లోని పలు కోణాలను స్పృశించారు, చిన్న చిన్న పదాలతో మినీ కవితలు వ్రాసి సమాజంలో సామాన్యున్ని సైతం ఆలోచింపజేసిన అలిశెట్టి ప్రభాకర్ జయంతి వర్ధంతి నేడు, 1954 జనవరి 12న జగిత్యాలలో చిన్నరాజం-లక్ష్మికి జన్మించాడు, మొదట చిత్రకారునిగా తరువాత సాహితీ మిత్రదీప్తి సంస్థతో కవిత్వ రంగంలోకి ప్రవేశించి తన కవితా శైలితో ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నాడు. జగిత్యాలలో పూర్ణిమ స్టూడియో కరీంనగర్‌లో శిల్పి స్టూడియో హైదరాబాద్‌లో చిత్రలేఖ స్టూడియో స్థాపించాడు, 1979 పరిష్కారం మొదటి రచన వెలువ రించగా 1985లో రక్తరేఖ రచన సంచలనం సృష్టించింది, మంటల జెండాలు, చురకలు, ఎన్నికల ఎండమావి, సంక్షోభగీతం సిటీలైఫ్ పేరుతో మినీ కవితల్ని వ్రాసి నగర జీవిత బ్రతుకులను తన కవితల రూపంలో కళ్ళకు కటినట్లు వ్రాసాడు, తన కవితలో ఇలా అంటాడు."నగరాల్లో అత్యధికంగా అత్యద్భుతంగా అస్థి పంజరాల్ని చెక్కే ఉలి ఆకలి" రాజకీయ నాయకుల గురించి వ్రాస్తూ" ఒక నక్క ప్రమాణ స్వీకారం చేసిందట ఇంకెవరినీ మోసం చేయనని ఒక పులి పశ్చాత్తాపం ప్రకటించిందట తోటి జంతువులను సంహరించినందుకు ఈ కట్టు కథ విని గొఱ్ఱెలింకా పుర్రెలూపుతూనే ఉన్నాయి



కవిత్వం గురించి వ్రాస్తూ సిరాబుడ్లుతాగి కాగితాలు నమిలితే కవిత్వం పుట్టదు పెన్నుతో సమాజాన్ని సిజేరియన్ చేయాలి వేశ్య గృహాలలో మగ్గుతున్న వారి గురించి వ్రాస్తూ " తాను శవమై....ఒకరికి వశమై తనువు పుండై....ఒకరికి పండై తను ఎడారై.... ఎందరికో ఒయాసిస్సై అని తన కవితలలో వేశ్యా మహిళల గురించి చెప్పడం ఆయనకే చెల్లింది, 38 ఏండ్ల తన జీవితంలో సమాజంలో పలు కోణాలను స్పృశిస్తూ తన కవితలను వ్రాసాడు చివరకు క్షయ వ్యాధి బారిన పడి 1993 జనవరి 12 హైదరాబాద్ నందు తుది శ్వాస విడిచాడు జనవరి 12 అతని జయంతి అదేరోజు అతని వర్ధంతి జరుపుకుటారు.

## బెల్ట్ క్లీనింగ్ కార్మికులకు సెమిస్కిల్డ్ చెల్లించాలి-ఆకుల

రామగిరి, జనవరి11, ప్రభాతవార్త



మండలంలోని సింగరేణి సంస్థలో పని చేస్తున్న బెల్ట్ క్లీనింగ్ కార్మికులకు సెమిస్కిల్డ్ వేతనాలు చెల్లించాలి ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న బుధవారం డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళ్ళితే సింగరేణి సంస్థ ఆర్జీ3లోని ఏరియాలో కాంట్రాక్టు కార్మికులతో కలిసి జీయం కార్యలయం ముందు ధర్నాను నిర్వహించారు. ఈసందర్భంగా వెంకన్న మాట్లాడుతూ సింగరేణి సంస్థలో బెల్ట్ క్లీనింగ్ కార్మికులుగా పని చేస్తున్న కార్మికులను శ్రమదోపిడి చేస్తోందని ఆరోపించారు. గతంలో జరిగిన 18రోజుల సమ్మె ఒప్పందంతో వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉచితంగా ఐఎంఈ,సీఎంఈని నిర్వహించాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రంను ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతికి అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు తోకల రమేష్, అశోక్, మనోజ్, తదితరులున్నారు.

## నరేంద్ర విద్యాలయంలో ఎల్లో డే నిర్వాహణ

**ఆనందంగా విద్యార్థుల సంబరాలు**

ప్రభాతవార్త,గంగాధర.



గంగాధర మండలంలోని నరేంద్ర విద్యాయలం హైస్కూల్‌లో ఇంగ్లీషు మాట్లాడించడంలో బాగంగా పాఠశాల అధ్యాపకబృందం అధ్వర్యంలో విద్యార్థులతో బుదవారం ఎల్లో డే నిర్వహించారు. విద్యార్థులకు ఆంగ్ల అక్షరాలతో నామకరణం,వివిధ రకాల పండ్లు,మొక్కలు పక్షుల పేర్లతో పైకార్డు తయారు చేయించారు. విద్యార్థుల తో ఉత్సాహంగా పాల్గొని ఆంగ్ల పదాలు నేర్చుకున్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం గంగాధర రాజేశం, గుజ్జుల గోపాల్‌రెడ్డి, అధ్యాపక బృందం డి.కరుణాకర్, వై.తిరుపతి,ఆర్‌తిరుపతి,పవన్,జి.సునీత,జి.రీనా,ప్రతిభ,మణితిరుపతి,మమ త,లావణ్య,గ్రీష్మ,రేణుక,జయశీల టి.అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం

ధర్మపురి, ప్రభాతవార్త :



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాలశాఖ ఆధ్వర్యంలో జిల్లా తెలంగాణ సాంస్కృతిక కళాకారులచే మండలంలోని రాజారం గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులు పాటల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజెప్పి వాటిని సద్వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. అలాగే కరోనా విషయంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు, కంటి వెలుగు పథకం, న్యూట్రీషన్ కిట్ల గురించి పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జైన సింగిల్విండో చైర్మన్ సొల్లు నరేష్, కళాకారులు పలిగిరి రాజేందర్, మల్లిక్ తేజ, మహిపాల్, ప్రవీణ్, శ్రీనివాస్, మురళీగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివి

**మున్సిపల్ చైర్‌పర్సన్ సునీత**

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



పారిశుద్ధ్యం పనులలో కార్మికుల సేవలు వెలకట్టలేనివని మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కార్మికులకు వాటర్ సప్లై సిబ్బందికి సబ్బులు, కొబ్బరినూనేలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం గ్రామ ప్రజలు నిద్ర లేవక ముందే కార్మికులు తమ విధులకు హాజరై కాలనీలను, డ్రైనేజీలను శుభ్రపరుస్తూ ప్రజలకు మెరుగైన వాతావరణం కల్పిస్తున్నారని ఎలాంటి రుగ్మతలు దరిచేరకుండా దోహదపడుతున్నారని అన్నారు. నిత్యం కాలనీలలో వివిధ రకాల వ్యర్థ పదార్థాలను తొలగిస్తూ పలు సందర్భాలలో మృత్యువాత పడిన జీవాలను తొలగించి రహదారులతో పాటు కాలనీలో ఉండే దారులను నిత్యం శుభ్రపరుస్తూ విధులు కొనసాగిస్తున్నారని అలాంటి కార్మికులకు ఎంత చేసిన తక్కువే అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు రేవెల్లి తిరుపతి, దున్నపోతుల రాజయ్య, గుర్రాల శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు సాజిద్, బారాస పట్టణ అధ్యక్షుడు పారుపల్లి




## మండల దివ్యాంగుల కమిటి అధ్యక్షునిగా గొల్లపెల్లి శ్రీధర్

పెగడపల్లి - ప్రభాతవార్త :



పెగడపల్లి మండల దివ్యాంగుల కమిటీ కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా గొల్లపెల్లి శ్రీధర్, గౌరవ అధ్యక్షులుగా బెదిగం రాజు, ఉపాధ్యక్షులుగా జక్కుల మల్లేశం, యం.డి ఇమామ్, ప్రధాన కార్యదర్శిగా తడగొండ సురేష్, సహాయ కార్యదర్శిగా మల్యాల రవి, కోశాధికారిగా మాల రవి, కార్యవర్గ సభ్యులుగా మూడపెల్లి శ్రీనివాస్, కొత్తూరి రజిత, నేరేళ్ల రాధ, గండ్ర సుధాకర్ రావు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన శ్రీధర్ మాట్లాడుతూ వికలాంగు సమస్యల ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల చట్టం బోర్డు మెంబర్ బండి సత్యం, జిల్లా అధ్యక్షులు మదాస్తు ప్రవీణ్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు చంద్రశేఖర్, రాజయ్య, తోట సంజీవ్ , వివిధ గ్రామాల దివ్యాంగులు పాల్గొన్నారు.

## కరీంనగర్ డైరి అధ్వర్యంలో గేదేలకు టీకాలు

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని నామాపూర్ గ్రామంలో బుధవారం కరీంనగర్ డైరీ అధ్వర్యంలో గేదేలకు టీకాలు వేసారు. ఈ సందర్భంగా గేదేలకు వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి, పశు వైద్యాధికారి ప్రేమ్‌కుమార్, సూపర్‌వైజర్లు రాములు, లింగారెడ్డి, డైరి డాక్టర్ నవీన్‌కుమార్, నామాపూర్ డైరి అధ్యక్షులు పిఎన్ రెడ్డి, రైతులు తదితరులు ఉన్నారు.

## దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన మేడిపల్లి

ప్రభాతవార్త,గంగాధర.



గంగాధర మండలంలోని కాసారం గర్శకుర్తి గ్రామాల మధ్య రోడ్లు దెబ్బ న్నాయంటూ కాంగ్రేస్‌పార్టి చొప్ప దండి నియోజకవర్గ ఇంచార్జి మేడిపల్లి సత్యం బుధ వారం మండల కాంగ్రేస్ పార్టి నాయకులతో కలిసి పరిశీలించారు.రోడ్డు పూర్తిగా దెబ్బతిని ప్రజా రవాణాకు ఇబ్బందులు కలిగిన అధికారులు,స్థానిక ప్రజా ప్రనిధులు,స్థానిక శాసన సభ్యులు పట్టించుకోవడం లేదని అన్నారు.వందల కోట్లతో అభివృద్ది అని చెప్పిన కనీసం రెండు గ్రామాల ప్రజల ఇబ్బందులు తీర్చలేక పోతున్నారని అన్నారు.వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, రామిడి రాజిరెడ్డి, బట్టు లక్ష్మి, నారాయణ, పి.మహే ందర్., మల్లయ్య, మహేష్,వేణు, తిరుపతి, పంతం, ప్రభాకర్,మల్లేశం,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

## ఇటుక బట్టి కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్య

### పిల్లలకు విద్యను అందించడంలో డీసీపీ పాత్ర అమోఘం

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



పెద్దపల్లి జిల్లాలోని ఇటుక బట్టిలలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించడంలో పెద్దపల్లి డీసీపీ రూపేష్ ముందుండి బట్టీల యాజమాన్యాలతో మాట్లాడి కార్మికుల పిల్లలకు విద్యను అందించడంలో విశేష కృషి చేశారు. అందులో భాగంగానే పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని కోమండ్లపల్లె, నర్సయ్యపల్లె ఇటుక బట్టీల యజమానులు లక్ష్మణ్‌రావు, లవన్‌రావు, సందీప్‌రావు, అవినాష్‌రావుల ఆధ్వర్యంలో పాఠశాలను నిర్మించారు. బుధవారం డీసీపీ ముఖ్య అతిథిగా హాజరై పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ధృవ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు డిజిటల్ తరగతులు ఆడియో, వీడియో ద్వారా లైవ్‌లో చూపించడం ద్వారా పిల్లలు విద్యకు తొందరగా అలవాటు పడి పిల్లలు సంతోషంగా నేర్చుకుంటారని అన్నారు. గతంలో ఇటుక బట్టీలలో ఉన్న అపోహలు పోయి ధృవ కార్యక్రమంతో బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ సారంగపాణి, సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సైలు ఉపేందర్‌రావు, అశోక్‌రెడ్డిలు ఉన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపిక కోసం ధరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల,ప్రభాతవార్త :

2023-24 విద్యా సంవత్సరం గాను బెస్ట్ ఆవేలబుల్ స్కూల్స్ రెసిడెని ్షయల్,నాన్-రెసిడెన్షియల్ పథకంలో భాగంగా,ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేయడానికి,జిల్లాలోని ప్రైవేటు ఆంగ్ల మాధ్యమ పాఠశాలల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాజ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రెసిడెన్షియల్ పథకంలోని విద్యార్ధులకు ట్యూషన్, రెండు జతల దుస్తులు,పాఠ్య పుస్తకాలు,నోటు పుస్తకాల కోసం ప్రతి విద్యార్థికి రూ.42 వేల చొప్పున చెల్లించబడునన్నారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నాన్-రెసిడెన్షియల్ పథకంలో విద్యార్ధులకు ట్యూషన్‌తో పాటు రెండు జతల దుస్తులు,పాఠ్య పుస్తకాలు,నోటు పుస్తకాల కోసం ప్రతి విద్యార్థికి రూ.28 వేల చొప్పున చెల్లిస్తామని తెలిపారు.ఆసక్తి గల పాఠశాలలు ధరఖాస్తు ఫారముల కొరకు షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయం మొదటి అంతస్తులో 128 నెంబరు కార్యాలయంలో సంప్రదించగలరని ఆయన కోరారు.పూర్తి చేసిన ధరఖాస్తు ఫారములు ఫిబ్రవరి 23 వరకు కార్యాలయంలో స్వీకరిస్తామన్నారు. ప్రైవేట్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మైనారిటీ బాలికల గురుకులంలో అడ్మిషన్లకు ఈ నెల 15న దరఖాస్తులు ప్రారంభం

ధర్మపురి, ప్రభాతవార్త :

ధర్మపురి మండల కేంద్రంలో గల మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ల కోసం ఈ నెల 15 నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ నాగసుధ ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి అడ్మిషన్ల కోసం మైనారిటీలకు 26 సీట్లు, బిసిలకు 5, ఎస్సీలకు 2, ఎస్టీలకు 2, ఓసిలకు 1, క్రిస్టియన్లకు 2 సీట్లు ఉన్నాయని ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే బ్యాక్‌లాగ్ ముస్లిం మైనారిటీలకు సంబంధించి 7వ తరగతిలో 29 సీట్లు, 8వ తరగతిలో 30 సీట్లు మిగిలి ఉన్నాయని ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థినులు జనవరి 15 నుండి 31 వరకు తమ వివరాలను ఆన్‌లైన్‌లో టెమ్రిన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# ఎస్ఎంసి ఛైర్మన్‌కు షోకాజ్ నోటీస్

### మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించిన జిల్లా విద్యాధికారి

### ఆరు పచ్చని చెట్లను నరికి వేసి మాయం చేశారని అభియోగం

### చైర్మన్‌ను సస్పెండ్ చేసి క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

### చుక్క గంగారెడ్డి డిమాండ్

బుగ్గారం,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ మూల శ్రీనివాస్ గౌడ్‌కు జగిత్యాల జిల్లా విద్యాధికారి డా.బి.జగన్‌మోహన్ రెడ్డి షోకాజ్ నోటీస్ ఉత్తర్వులు జారీ చేశారు.ఎలాంటి తీర్మాణం లేకుండా పాఠశాల ప్రాంగణంలోని ఆరు పచ్చని చెట్లను నరికివేసి మాయం చేశారని చుక్క గంగారెడ్డి ఇచ్చిన పిర్యాదు మేరకు ఈ షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు. జిల్లా విద్యాధికారి కార్యాలయం ప్రొసిడింగ్ ఆర్‌సి.నం 6091/బి1/ఎస్ఎస్/2022 ద్వారా 2023 జనవరి 2న ఈ షోకాజ్ జారీ చేసినట్లుగా ఉంది.పిర్యాదుదారుడు చుక్క గంగారెడ్డి బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్‌గా ఉన్న మూల శ్రీనివాస్ గౌడ్ అనేక అక్రమాలకు పాల్పడు తున్నాడని ఆరోపించారు.స్కూల్ మేనే జ్మెంట్ కమిటీ చైర్మన్‌గా ఉన్న మూల శ్రీనివాస్ గౌడ్ అనేక అక్రమాలకు పాల్పడు తున్నాడని ఆరోపించారు.స్కూల్ మేనే జ్మెంట్ కమిటీలో ఎవరికి కూడా కనీస సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి తీర్మాణం లేకుండా,కనీసం పాఠశాల ప్రాధానో పాధ్యాయులకు కూడా చెప్పకుండా ఆరు పచ్చని చెట్లను నరికివేసి మాయం చేయడం అతని అధికార అహం భావానికి నిదర్శనం అని పేర్కొన్నారు.వెంటనే మూల శ్రీనివాస్ గౌడ్‌ను ఎస్ఎమ్‌సి చైర్మన్ పదవి నుండి సస్పెండ్ చేస్తూ,చట్టపరంగా క్రిమినల్ చర్యలు కూడా తీసుకోవాలని డిమాండ్ చేశారు.గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బుగ్గారం పోలీస్ అధికారులకు,జిల్లా అటవీశాఖ అధికారులకు సైతం గతంలోనే పిర్యాధులు చేయడం జరిగిందని చుక్క గంగారెడ్డి సూచించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి, కళ్యాణ లక్ష్మి పథకం

### చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలో 15వ వార్డులో 6గురు లబ్దిదారులకు వార్డులలో ఇంటింటికి తిరుగుతూ నలుగురికి రూ.88 వేల విలువగల సిఎం సహాయనిధి చెక్కులు,ఇద్దరు లబ్దిదారులకు రూ.2 లక్షల విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులను ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు స్వయంగా అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అలాగే వార్డు సమస్యలు అడిగి తెలుసుకుంటూ వాటిని పరిష్కరిస్తూ,అభివృద్ధి పనులను పరిశీలిస్తూ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, కౌన్సిలర్స్, నాయకులు,కార్యకర్తలు,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ బాలికల గురుకులంలో అడ్మిషన్లకు ఈ నెల 15న దరఖాస్తులు ప్రారంభం

ధర్మపురి, ప్రభాతవార్త :

ధర్మపురి మండల కేంద్రంలో గల మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ల కోసం ఈ నెల 15 నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ నాగసుధ ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి అడ్మిషన్ల కోసం మైనారిటీలకు 26 సీట్లు, బిసిలకు 5, ఎస్సీలకు 2, ఎస్టీలకు 2, ఓసిలకు 1, క్రిస్టియన్లకు 2 సీట్లు ఉన్నాయని ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే బ్యాక్‌లాగ్ ముస్లిం మైనారిటీలకు సంబంధించి 7వ తరగతిలో 29 సీట్లు, 8వ తరగతిలో 30 సీట్లు మిగిలి ఉన్నాయని ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థినులు జనవరి 15 నుండి 31 వరకు తమ వివరాలను ఆన్‌లైన్‌లో టెమ్రిన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## వైద్యం కోసం 2.5 లక్షల ఎల్‌వోసి అందజేత

ధర్మపురి, ప్రభాతవార్త :

ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన కుమారి మహాశ్విని అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్యం కోసం రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ రూ.2.5 లక్షల విలువ గల ఎల్‌వోసిని ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. మహాశ్విని వైద్య ఖర్చుల కోసం కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతుండగా మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను సంప్రదించగా నిమ్స్ ఆసుపత్రిలో వైద్యం జరిగేలా ఇట్టి ఎల్‌వోసిని కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో ఎంపీ వెంకటేష్ నేతకానితో కలిసి అందజేశారు.

## విద్యా వ్యవస్థ పటిష్టతకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

### జడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో నడుపబడుతున్న హైస్కూల్‌లో ఇంగ్లీష్ మీడియం బోధన తరగతులను సంబంధించిన అండర్ టేకింగ్ సర్టిఫికేట్స్‌ను (బతికపెల్లి,తాటిపల్లి,శెకల్ల,మద్దునూర్ పాఠశాలలకు) జారీ చేసిన జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.నేటి విద్యార్ధులను రేపటి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఉపాధ్యాయులపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో రామానుజ చార్యులు, ప్రధానో ప్యాయులు పాల్గొన్నారు.

## తుమ్మెనాల గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం

ధర్మపురి, ప్రభాతవార్త :



ధర్మపురి మండలం తుమ్మె నాల గ్రామంలో బిజెపి నాయ కుల ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కరీం నగర్‌కు చెందిన మెడికవర్ ఆసుపత్రి వైద్యుల సహకారంతో నిర్వ హించిన ఇట్టి ఉచిత వైద్య శిబిరంలో వైద్యులు కుమ్మరి సాయి యోగేష్ కుమార్ నేతృత్వంలో పలువురు వైద్యులు సుమారు 200 మందికి వైద్య సేవలు అందించారు. అలాగే మందులను సైతం ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం వైద్యులను పలువురు బిజెపి నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు ఆకుబత్తిని తిరుపతి, బిజెపి నాయకులు అప్పాల మల్లేష్, కిరణ్‌కుమార్, బక్కన్న, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## అక్కపల్లి రాజరాజేశ్వరస్వామి ఆలయానికి వెండి చెంబు బహూకరణ

ధర్మపురి, ప్రభాతవార్త :

ధర్మపురి శివారున గల శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయానికి ధర్మపురికి చెందిన సుదవేణి శ్రీనివాస్‌గౌడ్-మంగ దంపతులు 103 గ్రాముల వెండి చెంబును బుధవారం బహూకరించారు. సుమారు 80 వేల విలువ గల వెండి చెంబును ఆలయ పూజారుల చేతుల మీదుగా దేవాలయానికి విరాళంగా ఇచ్చారు.

మెటుపల్లి వార్త

# అక్రమ ఇసుక రవాణాను అరికట్టడంలో అధికారులు విఫలం

**- అక్రమ రవాణాను అడ్డుకోకపోతే ఆందోళనలు చేపడుతాం**

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ**

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని మానేరు నుంచి జరుగు తున్న అక్రమ ఇసుక రవాణాను అరికట్టడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆరోపించారు. బుధవారం ముత్తారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన



విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలోని ముత్తారం, ఒడేడు, అడవీ శ్రీరాంపూర్, ఖమ్మంపల్లి గ్రామాల వద్ద మానేరు నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని విమర్శించారు. ప్రభుత్వం ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేసి, వాటిపై పర్యవేక్షణ చేపట్టకపోవడంతో గుత్తేదారులు నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్నారని అన్నారు. సమయ పాలన లేకుండా, అధిక లోడ్‌లతో లారీ ద్వారా ఇసుక తరలిస్తున్నారని, దీంతో ప్రజలు నిత్యం ఏం జరుగు తోందనని భయాందోళనలకు గురవు తున్నారని వారు తెలిపారు. మానేరు నదిపై చెక్ డ్యాంలు నిర్మాణం పేరుతో ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేసిన ప్రభుత్వం గుత్తేదారులకు వత్తాసు పలుకుతూ అక్రమ రవాణాకు అధికారులు సహకరిస్తున్నారని అన్నారు. సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజిద్ పాషా, కాంగ్రెస్ నాయకులు గాదం శ్రీనివాస్, అల్లం కుమార స్వామి, కోల విజయ్ గౌడ్, ఇనుముల ప్రదీప్ కుమార్‌తోపాటు పలువురున్నారు.

## పోస్టుమార్టం గదిని తరలించండి

మంథని - ప్రభాతవార్త



మంథని మున్సిపల్ పరిధిలోని బొక్కలవాగును ఆనుకుని పెద్దపల్లి రోడ్‌లో ఉన్న పోస్టుమార్టం గదిని మరోచోటికి మార్చాలని జంజర్ల మల్లేశ్, గుంటుకు రాజమల్లు కోరారు. ఇండ్ల మద్యలో పోస్టుమార్టం గది ఉండటంతో ఇబ్బందికర పరిస్థితులు ఉంటున్నాయని వారు పేర్కొన్నారు. ఈ పోస్టు మార్టం గదిని చుట్టుపక్కల మండలాల నుండి మృతదేహాలు తీసుకవచ్చి ఇక్కడ ఉంచటంతో దుర్వాసన వెదజల్లుతుందని అదేవిధంగా మృతదేహాలకు సంబంధించిన వారి రోదనలతో ఈ ప్రాంతం అంతా స్మశాన వాతావర్ణంలా మారిపోతుందన్నారు. జనావాసాల మద్య పోస్టుమార్టం గది ఉండటంతో చిన న్నపిల్లలు, మహిళలు భయాందళనలకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు. పోస్టుమార్టం గదిని ఆనుకుని ఉన్న ఇరువైపులా నివవాస గృహాలు ఉన్నాయని రోడ్డుకు ఆనుకొని పోస్టుమార్టం గది ఉండటంతో పాటు మరోగదిని నిర్మించటంతో ఈ ప్రాంతంలో దుర్వాసన వెదజల్లుతుందన్నారు. ఈ విషయంపైన పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకవచ్చినను స్పందించటం లేదని ఇప్పటికైన ఇక్కడి నుండి పోస్టుమార్టం గదిని మరోచోటికి మార్చాలని వారు కోరారు.

## సూసైట్ స్పాట్‌గా మారుతున్న గోదావరి బ్రిడ్జీ

**- సిపిఐ రామగుండం నగర సమితి నాయకుల నిరసన**

గోదావరిఖని, ప్రభాతవార్త.




నిండుకుండలా మారిన గోదావరిఖని వద్ద గోదావరి నది బ్రిడ్జీ సూసైడ్ స్పాట్‌గా మారుతుందని సిపిఐ రామగుండం నగర సమితి నాయకులు కె.కనకరాజ్, మద్దెల దినేష్‌లు అన్నారు. గోదావరి బ్రిడ్జీ వద్ద జరుగుతున్న ఆత్మహత్యలు, నగర పాలక సంస్థ హత్యలుగా వారు అన్నారు. గోదావరి వద్ద జరుగుతున్న ఆత్మహత్యలను నివారించడంలో పాలక వర్గం విఫలంపై సిపిఐ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో బుధవారం ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోదావరి నిండుకుండలా మారడం శుభపరిణామం అయినప్పటికీ ప్రజలు క్షణికావేశంతో సమస్యల కారణంగా గోదావరి నదిలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, అయినప్పటికీ నగర పాలక సంస్థ పట్టించుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. పారిశ్రామిక ప్రాంతమైన రామగుండంలో ఎన్నో పరిశ్రమలు ఉన్నప్పటికీ ప్రజల భద్రత గురించి కనీస ఆలోచన చేయకుండా, పెన్షింగ్ ఏర్పాటు చేయకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గౌతం గోవర్ధన్, తాళ్లపల్లి మల్లయ్య, మాటేటి శంకర్, టి.రమేష్‌కుమార్, ఎర్రల రాజయ్య, మార్కపురి సూర్య, హర్ష, గౌస్, బి.కనకరాజ్, పడాల కనకరాజు, జనగామ జగదీశ్వర్, మొండి, మల్లేష్ తదితరులున్నారు.

## పదోన్నతిపై వెళ్తున్న ఎజిఎంకు సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 హంప్టీ డిజిఎంగా పని చేసి ఎజిఎం ఇఅండ్ఎంగా మందమర్రి ఏరియాకు పదోన్నతితో కూడిన బదిలీపై వెళ్తున్న జె.నాగరాజును కాన్ఫరెన్స్ హాల్‌లో జిఎం ఎ.మనోహర్, అధికారులతో కలిసి బుధవారం ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, ఏరియా రక్షణ అధికారి బి.రవీందర్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ వెంకట మోహన్, ఫైనాన్స్ మెనేజర్ ధనలక్ష్మి బాయి, పర్యావరణ అధికారి రాజారెడ్డి, మెనేజర్లు ఐటి సుబ్రహ్మణ్యం, ఎస్ఇ పర్చేజ్ చంద్రరాజు, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత, 7ఎల్ఇపి మెనేజర్ నీలేష్ మహేంద్ర, ఏరియాలోని ఇతర అధికారులున్నారు.

## కాంట్రాక్టు కార్మికుల నుంచి లంచాలు తీసుకోవడం బంద్ పెట్టాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.




సింగరేణిలో దిన దినం లంచాలు తీసుకోవడం పెరుగుతుందని, సంస్థాగత నిర్వహనలో రాష్ట్రేతర అధికారులు ఉన్నప్పుడు సింగరేణిలో లంచాలు తక్కువగా ఉండేవని, కానీ స్వరాష్ట్రం తెలంగాణలో లంచాలు పెరుగు తున్నాయని, నెల 12 నుంచి 15వేల రూపాయలు వేతనాలు పొందు తున్న కాంట్రాక్టు కార్మికుల వద్ద కడూాఅ లంచాలు తీసుకుంటున్నారని, వెంటనే లంచాలు తీసుకోవడం బంద్ పెట్టాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శి మేరుగు రాజయ్య డిమాండ్ చేశారు. బొగ్గు గనుల వృత్తి శిక్షణ ఎంవిటిసి కేంద్రాలలో కాంట్రాక్టు కార్మికులకు వేతనంతో కూడిన శిక్షణ ఇవ్వాలని, చట్టపరంగా వర్తించే అన్ని ఆర్థిక ప్రయోజనాలను చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేసే చర్యలను బంద్ పెట్టించి ఉచితంగా, నాణ్యమైన, జాప్యం లేని శిక్షనను ఇచ్చి విధులను నిర్వహించుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

## వ్యాధి నిరోధక శక్తిని పెంచే ఆయుర్వేద ఔషదాలపై అవగాహన

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని లిమ్రా గార్డెన్స్‌లో జీవన్ సేవ్ గ్రూప్ ఆయుర్వేద మెడిసిన్ వారి ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు వ్యాధి నిరోధక శక్తిని పెంచే ఆయుర్వేద ఔష దాలపై డా.నాగ్‌నాథ్ బుధవారం అవగాహన కల్పించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ జీవన్ సేవ్ గ్రూప్ వారి మల్టీనోవా, స్పీడ్ లీనా, లైఫ్ ఆఫ్, నారీ సంరక్షణ, పెన్డొట్ పెయిన్, గోల్ డైపోకేర్, సుప్రబాత్ హెయిర్ ఆయిల్ వంటి పలు రకాల ఆయుర్వేద ఔషదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వీటి ద్వారా ఆటోమేటిక్‌గా శక్తివంతంగా ఉంటారాని మానవ శరీర నిర్మాణం, క్రియాత్మక పరిణామం కణం ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆధ్యాయం ప్రకారం ఈ కణం ఆరోగ్యం ఉండాలంటే రోజు మనం తీసుకునే ఆహారం ద్వారా సుమారు 167రకాల పోషకాలు అవసరమని కావున జీవన సేన అందిస్తున్న మల్టీనోవా ద్వారా పిండి పదార్థాలు మాంసకృతులు వంటి విటమిన్స్ చాలా ఆయుర్వేద ఈ మెడిసిన్‌ల ద్వారా అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నిషియన్ యూసుఫ్, మైనార్టీ పట్టణాధ్యక్షుడు కుతుబ్ పాషా, షాకీర్, నజీమా, రమేష్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మోడల్ స్కూల్‌లో 2023-24 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతిలో 100 సీట్లకు, 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ఈనెల 10నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అలీమోద్దిన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఈనెల 10నుంచి ఫిబ్రవరి 15వరకు అన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, మోడల్ స్కూల్‌లో ఉన్న మండల కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించబడతాయని ఎంపికైన విద్యార్థుల జాబితాను మే 15న వెల్లడిస్తారాని తెలిపారు.

## ఘనంగా ముందస్తు సంక్రాంతి పండగ వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



సంక్రాంతి పండగను పురష్కరించుకుని పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ అండ్ పిజీ కళాశాలలో ముగ్గుల రంగవల్లి పోటీలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను తెలిపే విధంగా అన్ని పండుగలను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. దీని ద్వారా భావితర విద్యార్థిని విద్యార్థులకు పండగల గురించి అవగాహన వస్తుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.ఎప్సిబా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వేణుగోపాల్, కమలాకర్‌రావు, మహేందర్, ప్రిన్సిపాల్ కెవి. సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పద్మశాలి యువజన సంఘ మండలాధ్యక్షునికి ఘన సన్మానం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని వేంపల్లి గ్రామ పద్మశాలి సంఘం ఆధ్వ ర్యంలో మల్లాపూర్ మండల యువజన సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పోతు గోపిని బుధవారం పద్మశాలి సంఘ సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు పోతుగోపి మాట్లాడుతూ పద్మశాలి కులోన్నతికై ఎల్లప్పుడూ కృషి చేస్తూ మండలంలోని అన్ని గ్రామాల పద్మశాలి యువజన సంఘాలను బలోపేతం చేస్తూ, అందరికి అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి గ్రామాధ్యక్షుడు పెంబి మహేష్, కార్యవర్గ సభ్యులు జక్కని నగేష్, పెంబి మనోజ్, జక్కని మల్లేష్, పోతు శేఖర్, జక్కని రఘు, జక్కని ప్రభు, పెంబి మణిదీప్‌లు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు, వాహనదారులు

ముత్తారం, ప్రభాతవార్త.

మంథని మండలం సూరయ్యపల్లి గ్రామం నుంచి ముత్తారం మండలం శుక్రవారం పల్లి వరకు నిర్మించిన రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సూరయ్య పల్లి నుంచి శుక్రవారంపల్లి వరకు సుమారు 9 కిలోమీటర్ల మేర బిటి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టారు. అయితే నిర్మాణం పనులు పూర్తి కాగా, రోడ్డుకు ఇరువైపులా ఎర్ర మట్టిని పోయాల్సిన కాంట్రాక్టర్, ఇష్టానుసారంగా సింగరేణికి సంబంధించిన ఓబి డస్ట్‌ను పోయడంతో ప్రజలు, వాహనదారులు అనేక అవస్థలు పడుతున్నారు. అయితే రోడ్డుకు ఇరువైపులా పోసిన ఓబి డస్ట్‌లో పెద్ద పెద్ద రాళ్ళు ఉండటం ప్రజలను, వాహనదారులను మరింత ఇబ్బందులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు ఇరువైపులా ఎర్ర మట్టి పోయాల్సి ఉండగా, కాంట్రాక్టర్ సింగరేణి డస్ట్‌ను తీసుకు వచ్చి పోయడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో కూడా రోడ్డుకు ఇరువైపులా ఇదే మట్టిని పోయడం వల్ల ఇంట్లోకి పోవడానికి బండరాళ్లు అడ్డుగా ఉంటున్నాయని, ఇంటి ముందు వాహనాలను పెట్టు కోవాలన్న ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడు తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.



## సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి

### - మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:



సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ కాపాడుకుంటేనే సమాజంలో తగు గుర్తింపు లభిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ పి. శాంతికుమార్, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సతీమణి సుంకే దివేన అన్నారు. ఈ మేరకు పట్టణంలోని జి ఆర్ఆర్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో సంక్రాంతి సందర్భంగా మహిళలకు నిర్వహించిన రంగోళి పోటీలలో బహుమతులను అందజేసి మాట్లాడారు. సంక్రాంతి పండగ అంటేనే ముగ్గులతో కూడుకుని ఉన్నదని, ఈ సంస్కృతిని కాపాడుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే సతీమణి సుంకే దివేన ఆధ్వర్యంలో ఈ రంగవల్లి పోటీలను నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు ఈ పోటీలలో మొదటి బహుమతి నూనె జ్యోత్స్న, రెండవ బహుమతి పెంటి రేఖ, మూడవ బహుమతి పొలుగుత్తుల లావణ్యలు కైవసం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ మేనేజర్ అర్పిత, కౌన్సిలర్లు బిజిలి అనిత, కొత్తూరి స్వతంత్రభారతి, పెరుమాండ్ల మానస, దండె జమున, మెప్మా అధికారి శ్రీవాణి, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు

### నిర్వహించిన గొల్లపల్లి ఎస్సై దత్తాద్రి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని జెడ్పిటిసి హైస్కూల్లో గొల్లపల్లి మండల ఎస్సై దత్తాద్రి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై దత్తాద్రి మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల సందర్భంగా ఎస్పీ సింధూ శర్మ ఆదేశాల మేరకు విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని, ఈ క్రీడా పోటీలు విద్యార్థులకు చదువుతో పాటు శరీర ధారుడ్యానికి, క్రీడలు ఎంతో అవసరమని, విద్యార్థులు చెడు మార్గంలో వెళ్లకుండా సెల్‌ఫోన్ టీవీలకు దూరంగా వుండి క్రీడలలో రాణించి తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచిపేరు తేవాలని అన్నారు. దీనికి సహకరించిన పాఠశాల అధ్యాపక బృందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్‌అండ్ఆర్ కాలనిలో ప్రజల సమస్యలు పరిష్కరించండి

### - ఆర్డీవోకు వినతి పత్రం అందించిన సర్పంచ్

మంథని రూరల్ - ప్రభాతవార్త



రచ్చపల్లి ఆర్‌అండ్ఆర్ కాలనిలో నివాస ముంటున్న ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం గ్రామ సర్పంచ్ కనవేన శ్రీనివాస్ ఆర్డీవో వీర బ్రహ్మ చారికి వినతిపత్రం అందించారు. రచ్చపల్లి గ్రామంలోని రామాలయం బొడ్డురాయి గతంలో నిర్మించటం జరిగిందని అదే ఏరియాలో బస్‌షెల్టర్ మరియు పబ్లిక్ టాయిలెట్ నిర్మిస్తే ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. అదేవిధంగా ధోబీఘాట్ వద్ద షెడ్ లేక వర్షాకాలంలో బట్టలు ఆరవేయటానికి ఎండాకాలం చాకలి వాల్లు సేద తీర్చుకోవటానికి ఇబ్బంది అవుతుందన్నారు. అందుచేత వారికి కోసం షెడ్ నిర్మించాలని ఆయన కోరారు. దీనిపైన ఆర్డీవో స్పందించి ఆర అండ్ఆర్ కాలనిలో సమస్యలు పరిష్కారించాలని సింగరేణి అధికారులకు ఆదేశించారని ఆయన తెలిపారు.

## ఐజేయూ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు ప్రకాశ్‌కు ప్రెస్‌క్లబ్ సన్మానం

మంథని - ప్రభాతవార్త



ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజెయూ) జాతీయ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన సీనియర్ జర్నలిస్టు అంకరి ప్రకాశ్‌ను బుధవారం మంథని ప్రెస్‌క్లబ్ సన్మానించింది. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ప్లీనరి సమావేశాల్లో ఐజెయూ జాతీయ అధ్యక్షుడు వినోద్‌కోహ్లి, సెక్రటరీ జనరల్ సభానాయక్‌లు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా మంథని ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో అంకరి ప్రకాశ్‌కు సభ్యులు పూలమాలలు వేసి శాలువతో సన్మానించారు. మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని వారు ఆశించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్, ప్రధానకార్యదర్శి ఆర్ల బాపుతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

## వివేకానందా లిటిల్‌జినియర్స్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

ప్రభాతవార్త,గంగాధర.

గంగాధర మండలం మధురానగర్‌లోని వివేకానందా లిటిల్‌జినియనిస్‌లో బుధవారం ముందస్తు సక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులు వివిధ వేశధారణతో పండుగవాతావరణం కల్పించారు. చిన్నారుల వేశధారణలు ఆకట్టుకున్నాయి. భోగిమంటలు చేసి ఆనందంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా వివేకానందా విద్యాసంస్థల అధినేత పి. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పిల్లలకు తెలంగాణా సంస్కృతి సాంప్రదాయాలు ఈ వేశధారణ ద్వారా అర్థం అవుతూయని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి అధ్యాపకబృందం పాల్గొన్నారు.




## అలిశెట్టి ప్రభాకర్ పురస్కారం ప్రదానం

కొడిమ్యాల ప్రభాత వార్త:



కొడిమ్యాల మండల కేంద్రానికి చేందిన ఉపాధ్యాయుడు, కవి, రచయిత మల్లారపు రాజయ్యకు అలిశెట్టి జయంతి, వర్ధంతి సందర్భంగా జగిత్యాలలో కళాశ్రీ సాహితీ వేదిక అధ్యక్షుడు గుండేటి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన వేదికపై కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ జి.వి. శ్యాంప్రసాద్ లాల్ చేతుల మీదుగా బుధవారం అందజేశారు, కవిత్వ పోటీలలో పాల్గొన్న వారిని సన్మానించి మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో రచయితలు కె.వి. నరేందర్, అన్నవరం దేవేందర్, మాడిశెట్టి గోపాల్, నంది శ్రీనివాస్, మద్దెల సరోజన, అనిత, ఓదెల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు వాగ్దాన పండుగ పోస్టర్ ఆవిష్కరణ

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ ఏసుక్రీస్తు వాగ్దాన పండగ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ మేరకు హోలి షాలోమ్ చర్చి వ్యవస్థాపకులు బిషప్ డా. గుండేటి శాంతికుమార్ ఆధ్వర్యంలో ఈ నెల 16న చొప్పదండి పట్టణంలోని జిఆర్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఏసుక్రీస్తు వాగ్దాన పండుగను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఏసుక్రీస్తు దీవేనల కోసం ప్రత్యేక ఏసుక్రీస్తు వాగ్దాన పండుగను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, కౌన్సిలర్లు కొత్తూరి మహేష్, నలుమాచు జ్యోతి రామకృష్ణ, మహేశుని సంధ్య మల్లేశం, తదితరులు పాల్గొన్నారు. ఈ పండుగలో మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే రవిశంకర్‌లు అతిథులుగా పాల్గొంటారని తెలిపారు.

## బిసి సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా వెంకటేష్ నియామకం

సారంగాపూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా సారంగాపూర్ మండలం లచ్చక్కపేట్ గ్రామానికి చెందిన దిటి వెంకటేష్‌ను నియమించినట్లు రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారా యణ తెలిపారు. హైదరాబాద్‌లో బిసి ముఖ్య నాయకుల సమావేశం ఎంపి ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో ఇట్టి నియామకం జరిగినట్లు ఆయన వెల్లడించారు. బిసి సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములైనందుకు గాను వెంకటేష్‌ను బిసి సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**- అడిషనల్ కలెక్టర్ మకంద మకరంద**



**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఎఅడిషనల్ కలెక్టర్ మకంద మకరంద సంబంధితాధికారులను ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ ప్రభూ, మండల పంచాయితీ అధికారి కృపాకర్, డిప్యూటి తహసీల్దార్ పద్మ, ఇంచార్జి ఎపిఒ నవీన్‌లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ మేరకు తెలంగాణ క్రీడా ప్రాంగణం, బృహత్ పల్లె ప్రకృతి వనం, శానిటేషన్, నర్సరీల గురించి చర్చించి వాటి వివరాలు సేకరించి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. అలాగే డబ్బా గ్రామంలో ఉన్న నర్సరీలు పరిశీలించి సీడ్ బ్లీడింగ్ పూర్తి చేయాల్సిందిగా సూచించారు. బృహత్ పల్లె ప్రకృతి వనం పేత్ వేయలేనందున మార్కింగ్ చేసి పూర్తి చేయాలని పంచాయితీ కార్యదర్శి రాణిని ఆదేశించారు. వైకుంఠదామంలో బాత్‌రూమ్‌లు, వాష్‌రూంలు వాడుకలోకి తీసుకరావాలని ఆదేశించారు. సెగ్రేగేషన్ షెడ్‌లో వర్మి కంపోస్ట్ తయారీ ఎంత ఇప్పటి వరకు సోల్డ్ అవుట్ ఎంత తయరీ అయిన వర్మీ కంపోస్ట్ నర్సరీలలో పండింది ఎంత అని అడిగి రికార్డులో పొందుపరిచిన వివరములను పరిశీలించారు. ఆయనతో పాటు ఎంపిడిఒ ప్రభు, మండల పంచాయితీ అధికారి దొండ కృపాకర్, డిప్యూటీ తహసీల్దార్ పద్మ, ఏపిఒ నవీన్,పంచాయితీ కార్యదర్శి రాణి, తదితరులున్నారు.

# జాతీయ స్థాయి, దక్షిణ భారత స్థాయి పోటీలకు పలువురు పెద్దపల్లి విద్యార్థులు



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జాతీయ స్థాయి, దక్షిణ భారత స్థాయి పోటీలకు పలువురు పెద్దపల్లి విద్యార్థులు ఎంపికయ్యారు. ఇన్‌స్పైర్ అవార్డ్ మనక్ రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా విద్యార్థులు మరో మారు సత్తా చాటినట్లు డిఇఓ మాధవి తెలిపారు. గత మూడు రోజులుగా నిర్మల్ పట్టణంలో జరుగుతున్న 10వఇన్‌స్పైర్ అవార్డ్స్ మనక్, 50వ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనలు బుధవారం సాయంత్రం ఘనంగా ముగిశాయి. చందనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని దాసరి హర్షిత వరుసగా రెండోసారి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం విశేషం. రాష్ట్రీయ వైజ్ఞానిక ప్రదర్శన రవాణా, ఆవిష్కరణల జూనియర్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎఫ్‌సిఐ 8వ తరగతి విద్యార్థి ఎస్.సాయి నిశాంత్ రాష్ట్ర స్థాయిలో రెండవ బహుమతి, బోధనోపకరణాల విభాగంలో వాణి ఉన్నత పాఠశాల భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు డి.కౌండిన్య ధక్షిణ భారత వైజ్ఞానిక పోటీలకు ఎంపిక కాగా, అపూర్ణ బిఇడి కళ్శాశాల విద్యార్థిని ఐ.సౌమ్య ఛాత్రోపాధ్యాయులు విభాగంలో రాష్ట్ర స్థాయి మొదటి బహుమతి సాధించుకున్నట్లు విజేతలందరికీ అటవీ శాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ రెడద్డి, కలెక్టర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రవినందన్ రావు, ఎం.నరేష్, గైడ్ టీచర్లు పి.హరిప్రసాద్, సి.శివక్రిష్ణ, వి.శ్రీనివాస్, సిహెచ్.శ్రీనివాస్, శ్యామల, బి.శ్రీనివాస్ తదితరులున్నారు.

# దళితుల ఆర్థిక అభివృద్ధికే దళిత బంధు పథకం

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికే ముఖ్యమంత్రి కేసిఆర్ దళిత బంధు పథకాన్ని అమలు చేస్తున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలో కళ్యాణ లక్ష్మి,సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీలో భాగంగా మోచి బజార్‌లో ఇటీవల పి.రాజయ్యకు దళితబంధు పథకం ద్వారా మంజూరైన ఫుట్‌వేర్ షాప్‌ను సందర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితుల జీవితాల్లో వెలుగులు నింపి భావితరాలకు బంగారు బాట వేయాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ దళిత బంధు పథకం అమలు చేస్తున్నారని అన్నారు.దళితులు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు దళితబంధు పథకం ప్రవేశపెట్టారన్నారు.బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని,పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలుచేస్తూ,దేశానికే ఆదర్శంగా సిఎం కేసిఆర్ నిలుస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.దళిత బంధు పథకం ద్వారా ఒక్క రూపాయి కూడా బ్యాంకు లింకేజి లోన్ లేకుండా రూ.10 లక్షలు నేరుగా దళితుల అకౌంట్లలో జమచేయడం జరిగిందన్నారు.దళితులు వారు కోరుకున్న రంగాల్లో ఎదిగేందుకు మంచి యూనిట్లను ఎంచుకొని ఆర్థిక సాధికారత సాధించాలన్నారు. రాజేష్ దళిత బంధును సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు.రాబోయే రోజుల్లో అన్ని వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు.

# ట్రెయిన్ యువర్ బ్రెయిన్ గెయిన్ యువర్ జాబ్

**- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**

**సిరిసిల్ల క్రైమ్, ప్రభాతవార్త :** బుధవారం రోజున సిరిసిల్ల పట్టణంలోని జిల్లా గ్రంథాలయంలో వివిధ ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులకు హౌ టు రీచ్ యువర్ గోల్ అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే హాజరై పోటీ పరీక్షల మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులు ఎలాంటి మానిసక ఆందోళన చెందకుండా పట్టుదలతో సాధన చేసి అనుకున్న లక్ష్యాలను అందుకోవాలన్నారు. పోటీ ప్రపంచంలో సమకాలీన అంశాలను మరియు చరిత్రను ఎకానమీని సామాజిక, రాజకీయ, భౌగోళిక అంశాల పట్ల నిరంతరం అప్డేట్ అవుతూ ముందుకు వెళ్లినట్లయితే విజయం వరిస్తుందన్నారు. సిరిసిల్ల జిల్లా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు కల్పించిన సదుపాయాలను చూసి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఆకూరి శంకరయ్యను అభినందించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులు అడిగిన ప్రశ్నలకు వారికి ఉన్న సందేహాలను జిల్లా ఎస్పీ సమాధానం ఇచ్చారు. నూతనంగా ఎన్నుకోబడిన సిరిసిల్ల జిల్లా సాహితీ సమితి అధ్యక్ష, కార్యదర్శులు జనపాల శంకరయ్య, వెంగళ లక్ష్మణ్‌లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఆకూనూరి శంకరయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుగ్గారెడ్డి, గ్రంథ పాలకులు బి.శంకరయ్య, కె.మల్లయ్య, వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులు పాల్గొన్నారు.



## విద్యార్థినిల లైంగిక వేధింపుల కేసులో ముదిమాణిక్యం హైస్కూల్ హెడ్‌మాస్టర్ కూడా సస్పెండ్

**- సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసిన ఆర్‌జేడీ వరంగల్**

**- హెడ్‌మాస్టర్ సస్పెండ్ ఆలస్యంగా వెలుగు చూసిన వైనం**

**- స్కూల్ మొత్తం విద్యార్థుల సంఖ్య 16, ఉపాధ్యాయులు 7గురు**

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుచున్న విద్యార్థులు గత కొన్ని నెలల నుండి విద్యా బుద్ధులు నేర్పే ఉపాధ్యాయుడి అసభ్య ప్రవర్తన, లైంగిక వేధింపులతో గాయపడిన పసి మనసులు విసిగి, వేసారి పోయి ఫిర్యాధు చేసే ధైర్యాన్ని కూడగట్టుకొని, పీడింపజేసే మనుషుల చెర నుండి విముక్తి పొందారు. ఇట్టి తతంగంలో ఇది వరకే ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు ఎండీ ఖలీలుద్దీన్ సస్పెండ్ కాబడిన విషయం తెలిసిందే. అయితే ఇతనితో బాటు అక్కడ పనిచేస్తున్న హెడ్‌మాస్టర్ కె మోహన్‌రావ్‌ను కూడా సస్పెండ్ చేస్తూ రీజనల్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ (ఆర్‌జేడీ) వరంగల్ గారు ఉత్తర్వులు జారీ చేసినట్లు విద్యాశాఖ తెలిపింది. అయితే హెడ్‌మాస్టర్ సస్పెండ్ ఇన్ని రోజులుగా రాజకీయ పైరవీలతో ఈ విషయాన్ని గోప్యంగా ఉంచినట్లు తెలుస్తోంది. ఒకే రోజు వ్యవధిలో ఇద్దరు సస్పెండ్ కాబడినట్లు విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసిన సర్క్యులర్లు మాత్రం లభ్యం అయినవి. హెడ్‌మాస్టర్ కే మోహన్‌రావు చట్టబద్ధమైన విధులను నిర్వర్తించడంలో నిర్లక్ష్యం చూపడం వలన పాఠశాల నిర్వహణ విఫలమైందని, విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తించిన ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు ఎండీ ఖలీలుద్దీన్‌కు మద్దతు ఇచ్చినందు వలన హెడ్‌మాస్టర్ మోహన్‌రావును కూడా క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సర్వీస్ నుండి సస్పెండ్ చేస్తూ ఆర్‌జేడీ విద్యాశాఖ వరంగల్ గారు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. కేవలం 16 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో 07గురు ఉపాధ్యాయులు అంటే ఇద్దరు విద్యార్థులకు ఒక్క ఉపాధ్యాయుడు చొప్పున ఉండి విద్య నేర్పలేక ఇబ్బందులకు, వేధింపులకు, గురిచేయడం పట్ల విద్యాభిమానులు, విద్యార్థి సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటి వరకు చిగురుమామిడి మండలంలో ఒకే పాఠశాల నుండి ఇద్దరు ఉపాధ్యాయులు సస్పెండ్ కాబడిన సంఘటన చూడలేదని విద్యాభిమానులు అంటున్నారు.

# మాస్టర్ ప్లాన్ ముసాయిదా మాత్రమే

**- అందరి అభిప్రాయం మేరకు రద్దు చేయడానికి సిద్ధం**

**- ప్రజలు,రైతులు ఆందోళనలు వీడాలి**

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మాస్టర్ ప్లాన్ ముసాయిదా మాత్రమేనని,అందరూ వద్దనుకుంటే మాస్టర్ ప్లాన్ రద్దు చేయడానికి సిద్ధమని డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ 1989లో జగిత్యాల పట్టణంలో పుప్పాల ఆశాలు ఉన్న సమయంలోనే విజయపురి,గాంధీ నగర్ పరిసర ప్రాంతాలను కలిపి మాస్టర్ ప్లాన్ తయారు చేశారని,చింతకుంట కింద ప్లే,పార్క్ జోన్ ఉండేదని,విజయపురి వైపు రైల్వే జోన్ ఉండేదని,గోవింద్‌పల్లి వైపు హాస్పిటల్ జోన్ ఉండేదని అన్నారు.

**జగిత్యాల పట్టణంలో చట్టబద్ద అనుమతులు లేకుండా ఇండ్ల నిర్మాణం...**

పెరుగుతున్న జనాభాకి తగినట్లుగా రాష్ట్రం అంతటా మాస్టర్ ప్లాన్ ఏర్పాటుకు నిర్ణయం మాత్రవే తీసుకోవడం జరిగిందన్నారు.యావర్‌రోడ్డులో దాదాపు వెయ్యి మీటర్లు రోడ్డు వెడల్పు చేయడం జరిగిందన్నారు.నేడు ప్రజలు 100 ఫీట్‌లతో నిర్మాణం,ఢిల్లీ సంస్థ ద్వారానే సర్వే జరపడం జరిగిందన్నారు.మాస్టర్‌ప్లాన్ ప్లెక్సీలు ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగిందని,దాదాపు 60 రోజుల పాటు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని ప్రతిపక్ష అసత్య మాటలు నమ్మవద్దని,ఆగం కావద్దని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల పక్షాన ఉంటామని ప్రజలకు న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్, సర్పంచ్‌లు గంగాధర్, లక్ష్మణ్‌రావు, ప్రభాకర్, ఎంపిటిసి మహేష్,ఉప సర్పంచ్‌లు మోహన్‌రెడ్డి, మహేష్, నాయకులు రౌతు గంగాధర్, సురేంధర్, మల్లారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, అడువాల లక్ష్మణ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన జగిత్యాల శివవీధి ఆల్ఫోర్స్ స్కూల్ సంక్రాంతి సంబరాలు





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ రైతుల శ్రేయస్సును సూచిస్తుందని,సకల సంప్రదాయాలకు నిలయంగా ఉంటుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి స్థానిక శివవీధిలోని ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్లో అట్టహాసంగా పల్లె వాతావరణం ఉట్టిపడే విధంగా ఏర్పాటు చేసినటువంటి మకర సంక్రాంతి సంబరాలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు.అంతకు ముందు ప్రాంగణంలో వారు ఏర్పాటు చేసినటువంటి శ్రీ గౌరీ మాత విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ద్వారా సమాజంలో ప్రేమ ఆప్యాయత అనురాగం,సోదర భావం చాలా పెరుగుతుందని,అభివృద్ధి చెందేలా వాతావరణం ఏర్పడుతుందని చెప్పారు.ఆచార సంప్రదాయాలు చాలా వరకు అమలు చేస్తారని తెలుపుతూ ప్రతి ఒక్కరూ పండుగ వైభవాన్ని కాపాడాలని కోరుతూ వారు వాటి గొప్పతనాన్ని కాపాడి సోదర భావాన్ని పవిత్రతను తెలియపరిచాలని కోరారు.అందులో భాగంగా నేడు పాఠశాలలో ఆకాశమే హద్దుగా వివిధ రంగుల దుస్తుల మధ్య శాస్త్రోత్రంగా నిర్వహించడం జరిగిందని వారు చెప్పారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించి నటువంటి సంక్రాంతి తెచ్చింది సంబరం ఊరంతా కదిలించే మనమందరం ముత్యమంతా ముగ్గు చాలా ఆకర్షించాయి.ప్రత్యక్షంగా విద్యార్థులు చేపట్టే సంక్రాంతి సంతోషాన్ని తెచ్చింది అనే నాటకాని ఆలోచింపజేసింది.ఈ కార్యక్రమంలో సుమారు రెండు వందల మంది విద్యార్థులు వివిధ రకాల పిండి వంటలను వివిధ రకాల పదార్థాలను ప్రదర్శించారు.వేడుకలలో భాగంగా చేసినటువంటి సకినాలు జోడి చాలా ఆకట్టుకుంది.ఇంకా పాఠశాలలను వివిధ రంగుల పతంగులతో విద్యార్థుల సాంప్రదాయంగా విచ్చేసి పండుగ వాతావరణాన్ని రెట్టింపు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైయివేట్ కంపెనీ కార్మికుల జీతాల్లో కోతలు

**- కడుపు మంటతో నిరసనలు**




**రామగిరి, జనవరి11, ప్రభాతవార్త:** మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఓబి వెలికితీసే ప్రైయివేట్ కంపెనీలోని కార్మిలకు జీతాల్లో తెలియని కోతలను పెట్టడంతో పాటు నెలవారి జీతంలో నిబంధనలకు లోబడి జమ చేయలేదని కార్మికులు ఆరోపిస్తూ బుధవారం కడుపు మంటతో నిరసనలకు దిగారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తిలో భాగంగా ముందుగా మట్టిని వెలికి తీయాల్సి ఉంటుంది. ఈక్రమంలో ఈమట్టిని వెలికి తీయడంకు టేండర్ పొందిన ప్రైయివేట్ కంపెనీలో పని చేస్తున్న వాల్వో ఆపరేటర్లకు, బ్లాస్టింగ్ హెల్పర్లు, వివిధ పనిస్థలాల్లో పని చేస్తున్న కార్మికుల చెల్లించే జీతాలు రూల్ ప్రకారంగా చెల్లించకుండా కోతలు విధించి జీతంను వేయడం జరిగిందని తెలిసింది. ఈక్రమంలో పలువురు కార్మికులు జీతాలను పూర్తిస్థాయిలో చెల్లించాలని డిమాండ్ చేస్తూ కంపెనీలో నిరసనలకు దిగారు. కార్మికులకు లేబర్ యాక్ట్ ప్రకారం జీతాలు చెల్లించాల్సి ఉండగా, మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ప్రైయివేట్ ఓబి కంపెనీ నిబంధనలన్నీ తుంగలో తోక్కి కార్మికులకు పండుగ పోట కడుపు కోట్టిందని వివిధ కార్మికుల్లోంచి ఆరోపణలు వెలువడుతున్నాయి. అయితే ఈసమాచారం తెలుసుకొన్న సింగరేణి యజమాన్యం ప్రైయివేట్ ఓబి కంపెనీలో కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న కార్మికులకు నెలకొన్న వారి సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని తద్వారా శాంతియుతంగా సమస్యలను పరిష్కారింస్తామని హామీని ఇచ్చారని తెలిసింది. ఈక్రమంలో నిరసనలకు దిగిన కార్మికులు తాత్కాలికంగా నిరసనలను విరమించారని తెలిసింది. అయితే వారి సమస్య జీతం నిబంధనలకు లోబడి జమ చేయలేదని, తదితర సమస్యలను యజమాన్యం దృష్టికి తీసుకెళ్ళినట్టు దీంతో యజమాన్యం ఓబి వెలికితీసే ప్రైయివేట్ కంపెనీతో మాట్లాడి సమస్యను పరిష్కారిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిసింది. దీనిపై అధికారికంగా ఏం జరిగిందో తెలియాల్సి ఉంది. అయితే దీనిపై ఆర్జీ3,ఏపిఎల అధికార ప్రతినిధి విలాస్ శ్రీనివాస్ పోద్దార్‌ను వివరణ అడుగగా ఏరియాలోని ప్రైయివేట్ ఓబి కంపెనీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు నిరసనలు చేసింది వాస్తవమేనని, వారి సమస్యలను తమదృష్టి కార్మికులు తీసురావడంతో పరిష్కారిస్తామని హామీ ఇచ్చామని తెలిపారు.

# దొంగలకు వరంగా మారిన పాత రచ్చపల్లి గ్రామం..!

**- 62 విద్యుత్ స్థంబాల వైర్లు మాయం**

**మంథని - ప్రభాతవార్త:** సింగరేణి ఓపెన్‌కాస్టు విస్తరణలో భాగంగా మండలంలోని రచ్చపల్లి గ్రామాని న్న సింగరేణి స్వాధీనం చేసుకోగా వారికి నూతనంగా బిట్లుపల్లి శివారులో ఆర్‌అండ్‌ఆర్ కాలనీ నిర్మాణం చేసి ఇవ్వగా గ్రామప్రజలు అక్కడికి తరలివెళ్లారు. కాగా గ్రామాన్ని విడిచి గ్రామస్థులు అందరు వెళ్లిపోవటంతో గ్రామంలోని ఇండ్లను సింగరేణిసంస్థ కూల్చివేయగా గ్రామంలో ఉన్న విద్యుత్ స్థంబాలు దాదాపు 62 ఉండగా వాటికి సంబంధించిన విద్యుత్‌వైర్లు మొత్తం దొంగలు చేతివాటం చూపి మాయం చేశారు. రచ్చపల్లి గ్రామం నుండి అందరు వెళ్లిపోవటంతో దొంగలు వారి ఇష్టారీతిలో గ్రామంలో ఏ వస్తువు దొరికినా ఎత్తుకెళ్లే కార్యక్రమం పెట్టారు. దీనిలో భాగంగా గ్రామంలోని ఏకంగా 62 విద్యుత్ స్థంభాలకు సంబంధించిన వైరును ఎత్తుకెళ్లారు. దీనిపైన సంబంధిత అధికారులు ప్రాథమికంగా విచారణ జరిపి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా సింగరేణి ప్రభావిత గ్రామం కావటంతో పాటు గ్రామాన్ని సింగరేణి స్వాధీనం చేసుకోవటంతో దీనిపైన పోలీసులు గాని ఇతర అధికారులు గాని పెద్దగా దృష్టిపెట్టక పోవటంతో ఇదే అదనుగా భావించిన దొంగలు విద్యుత్‌వైర్లను మాయం చేశారు. విద్యుత్ స్థంబాలను కిందకు వంచి వాటికి సంబంధించిన వైర్లను ఎత్తుకెళ్లారు.





**విద్యుత్ వైర్ల చోరిపై పోలీసులకు ఫిర్యాదు చేశాం**
**- ఏడిఇ హేమచంద్రబాబు**

మంథని మండలం పాత రచ్చపల్లి గ్రామంలోని 62 విద్యుత్ స్థంబాలకు సంబంధించిన విద్యుత్ వైరును దొంగలు ఎత్తుకుపోయిన విషయంపైన తాము పోలీసులకు ఫిర్యాదు చేశామని ట్రాన్స్‌కో ఏడిఇ హేమచంద్రబాబు తెలిపారు. 62విద్యుత్ స్థంబాలకు సంబంధించిన వైర్తు దాదాపు 9కిలోమీటర్ల పొడవు ఉంటుందని దీనివిలువ సుమారు రూ.1.60లక్షల వరకు ఉంటుందన్నారు. తమకు వచ్చిన సమాచారం మేరకు గ్రామంలో కొంతమంది వద్ద కొంతమేరకు వైరును స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. దీనిపైన పోలీసులు లోతుగా విచారణ జరిపి దొంగలను పట్టుకుని విద్యుత్ వైరును రికవరి చేయాలని ఆయ న అన్నారు.

# ప్రతి ఒక్కరికి కంటి చూపుకై కంటి వెలుగు కార్యక్రమం

**- ఈనెల 18 నుండి 100రోజుల పాటు కంటి వెలుగు**

**- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** నిరుపేదల ఆరోగ్య సంరక్షణ కోసం సిఎం కెసిఆర్ ప్రతి ఒక్కరికి కంటి చూపు బాగుండాలని పేదలకు అందుబాటులోకి కంటి వెలుగు కార్యక్రమంను చేపట్టారాని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఈనెల 18నుండి 100రోజుల పాటు నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమంపై మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 18నుంచి 100రోజుల పాటు కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్రప్రభుత్వం నిర్వహిసు్తందని కంటి ఆపరేషన్ ఎవరికైనా పేదవారికి అవసరమున్నచో ప్రభుత్వం అన్ని తానై అపరేషన్ చేయిస్తుందని, కళ్ళజోడు అవసరమున్న వారికి అద్దాలను, మందులు అవసరమున్న వారికి మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇట్టి సదావకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇట్టి కంటి వెలుగు కార్యక్రమంపై ఆయా వార్డుల పరంగా వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఆర్పీలు, ఆధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, ఇంచార్జి కమీషనర్ రాజ్‌కుమార్, ప్రభుత్వ వైద్యులు , కౌన్సిలర్లు, కో ఆప్షన్స్, అర్పిలు, అధికారులు, కంటి వెలుగు ఆధికారులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# సిఇఆర్ క్లబ్ మెంబర్స్‌కు బహుమతుల ప్రదానం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** 2020 నుంచి 22 వరకు ఫ్యామిలీ డే వేడుకలను పురస్కరించుకొని సిఇఆర్ క్లబ్ మెంబర్స్‌కు ప్రతీ యేటా అందించే బహుమతులను ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ చేతుల మీదుగా రిలీజ్ చేసి, క్లబ్ మెంబర్స్‌కు బుధవారం అందజేశారు. ఆర్జీ ఏరియాలో పని చేస్తున్న 1122 మంది కి సంబంధించి సిఇఆర్ క్లబ్ మెంబర్స్‌కు వారి గనులు, డిపార్ట్‌మెంట్‌లకు బహుమతులు అందించారు. ఇటీవల నిర్వహించిన సిఇఆర్ క్లబ్ ఫ్యామిలీ డే వేడుకల కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా, ఆకట్టుకునే విధంగా నిర్వహించినందుకు క్లబ్ మెంబర్స్‌ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు, పర్సనల్ డిజిఎం, చీఫ్ కో ఆర్డినేటర్ సిహెచ్.లక్ష్మనారాయణ, గౌరవ కార్యదర్శి బంగారు సారంగపాణి, సహాయ కార్యదర్శి జాన్ కెనడి, జిఎం ఆఫీస్ ఇన్‌ఛార్జి ప్రవీణ్, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, ఇతర అధికారులున్నారు.



# బావిలో పడ్డ చుక్కల దుప్పిని రక్షించిన అటవీ శాఖ అధికారులు



**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండలం తాటిపల్లి శివారులోని రాళ్ళపల్లి వెళ్ళేదారిలో గల వ్యవసాయ బావిలో పడ్డ చుక్కల దుప్పిని అటవీ అధికారులు కాపాడి సురక్షిత ప్రాంతానికి తరలించారు. రాళ్ళపల్లి సమీపంలో గల అటవీ ప్రాంతంలో ఓ వ్యవసాయ బావిలో దప్పిక తీర్చుకునేందుకు వచ్చిన చుక్కల దుప్పి బుధవారం బావిలో పడగా స్థానిక రైతులు గమనించి వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించగా వెంటనే స్పందించిన జిల్లా ఫారెస్ట్ అధికారి వెంకటేశ్వర్ రావు, తమ సిబ్బందిని ఘటన స్థలానికి పంపించారు. డిప్యూటి రేంజ్ అధికారి అరుణ్ కుమార్, మల్యాల ఫారెస్ట్ బీట్ అధికారి నవీన్ ఆధ్వర్యంలో స్థానికుల సహకారంతో బావిలో పడ్డ చుక్కల దుప్పిని వలల సహాయంతో బయటకు తీసి దానిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. స్థానికులు అటవీశాఖ అధికారులకు వెంటనే సమాచారం అందించడంతో దుప్పిని సురక్షితంగా బయటకు తీసి సురక్షిత ప్రాంతానికి తరలించడం పట్ల స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు. కాగా వ్యవసాయ బావికి రక్షణ గోడ లేకపోవడం వల్లనే దుప్పి దప్పిక తీర్చేందుకు వచ్చి ప్రమాదవశాత్తు బావిలో పడినట్లు లేకుంటే ఈ ప్రమాదం జరిగేది కాదని స్థానికులు అంటున్నారు.

## వ్యాసరచన పోటీల్లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన గురుకుల విద్యార్థి



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థిని ఎం.నిరోషా శాతవాహన యునివర్సిటీ తరపున రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన జి-20 సదస్సు-భారతదేశ భాగస్వామ్య పాత్ర" అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో పాల్గొని రాష్ట్ర స్థాయిలో రెండవ బహుమతి పొందింది. అందుకు గాను మంగళవారం రాజ్ భవన్‌లో గవర్నర్ చ ఏతుల మీదుగా వెండి పతకం, నగదు పారితోషికం పార్టిసిపెంట్ సర్టిఫికెట్‌ను అందజేశారు. విద్యార్థిని కనబర్చిన ప్రతిభకు గాను శాతవాహన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ ఎస్.మల్లేశం అభినందించారు. అలాగే వ్యాసరచన పోటీలు ఉత్తమ ప్రతిభ కనబరిచిన నిరోషాను ప్రిన్సిపాల్ రజని, వైస్ ప్రిన్సిపాల్ సుధాసింధూ, ఇంచార్జి ఎస్ఎస్ఎస్ కోఆర్డినేటర్ స్పందనలు అభినందించారు.

# తండ్రి పట్టాలిస్తే కొడుకు లాక్కుంటున్నాడు

– అగ్రహారం గుట్టలను కాపాడాలని ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు



**వేములవాడ, ప్రభాతవార్త :** ఎమ్మెల్యే రమేష్‌బాబు తండ్రి రాజేశ్వరరావు హయాంలో పట్టాలు ఇస్తే ఆ పట్టాలను ఎమ్మెల్యే దౌర్జన్యంగా లాక్కుంటున్నాడని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ ఆరోపించారు. సహజసిద్ధమైన అగ్రహారం గుట్టల నుండి మట్టి కంకర తీయడానికి పర్యావరణ అనుమతులకు సంబంధించి వివరాలు ఇవ్వాలని సమాచార హక్కు చట్టం ద్వారా బుధవారం ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అగ్రహారం గుట్ట పూర్తిగా కబ్జాకు గురవుతుందని అక్కడ కంకర మట్టి తీయకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందన్నారు. అగ్రహారం గుట్టలను తొలిచేస్తున్న ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కబ్జాదారి నుండి ప్రకృతి సంపదను కాపాడాలన్నారు. అగ్రహారం నాంపల్లి గుట్ట ప్రాంతాలలో జరుగుతున్న అక్రమాలను ఎమ్మెల్యే బయటపెట్టాలన్నారు. 2020లో ఒర్రెపైన కట్టినటువంటి చెక్‌డ్యామ్ నిర్మాణాన్ని పూడ్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సాక్షాధారాలు అందించినా ఇప్పటివరకు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గుట్టపై అవినీతి అక్రమాలు జరిగాయి అనడానికి నిదర్శనం చెక్ డ్యాం పూడ్చివేతనే నిదర్శనమని తెలిపారు. గత 13 సంవత్సరాలుగా ప్రజలు అధికారాన్ని కట్టబెడితే బాధ్యతగల పదవిలో ఉండి ప్రజల భూములను ఆస్తులను కాపాడటంలో ఎమ్మెల్యే విఫలమయ్యాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెంకటస్వామి, అర్బన్ అధ్యక్షులు పిల్లి కనకయ్య, నాయకులు చిలుక రమేష్, రాకేష్, ఎర్రం నాగయ్య, వస్తాదు కృష్ణ, నాగుల మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కృతజ్ఞత సభలో కేటిఆర్ ప్రసంగం హాస్యాస్పదం



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మంగళవారం సిరిసిల్లలో కృతజ్ఞత పేరుతో బిఆర్ఎస్ పార్టీ జరిపిన సభలో కేటిఆర్ చేసిన ప్రసంగం హాస్యాస్పదంగా ఉందని కేంద్ర ప్రభుత్వం పై నిధుల విషయంలో చేసిన విమర్శలను పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కస్తూరి కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి ఎక్కడుంది అని మాట్లాడిన వారే తమ సభలలో ప్రసంగాలలో పదే పదే బీజేపీ పార్టీ, కేంద్ర ప్రభుత్వం, బండి సంజయ్‌లపై వ్యాఖ్యలు చేసే పరిస్థితి వచ్చిందని అన్నారు. సిరిసిల్లలో ఏర్పాటు చేసిన సభలో కేటిఆర్ కేంద్ర ప్రభుత్వ నిధుల విషయంలో చేసిన ఆరోపణలు అన్నీ అబద్దాలేనని అవసరమైతే ముస్తాబాద్ మండల బీజేపీ పార్టీ పక్షాన బహిరంగ చర్చకు సిద్ధమని అన్నారు.

**ఏ-ఫర్ ఆవునూర్, బి-ఫర్ బదనకల్**
**సి-ఫర్ చీకోడు, డి-ఫర్ డబుల్ ఇళ్లు**
**ఈ-ఫర్ ఎక్కడా**
**– సొల్ల క్రాంతి**

బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సొల్ల క్రాంతి మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు. మండలంలో ఎన్ని గ్రామాల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్ళ నిర్మాణం పూర్తి చేశారని ప్రశ్నించారు. కేంద్రం నుండి వచ్చిన నిధులతో మండలంలో ఎన్ని పనులు చేశారో మా వద్ద పూర్తి సమాచారం ఉందని కేంద్రానికి పన్నుల రూపంలో వెళ్ళింది అంతా రాష్ట్రానికి వచ్చింది ఇంతే అని చెపుతున్న నాయకులు అవసరంగా వచ్చిన కేంద్ర నిధుల గూర్చి జాతీయ రహదారులు, అంగన్వాడీ కేంద్రాలకు నిధులు ఇలా వివిధ రకాలుగా కేంద్ర ప్రభుత్వ నుండి వచ్చే నిధుల గూర్చి చెప్పకుండా ప్రజలను మభ్య పెడుతున్నారని అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం సేకరించిన ఆధారాలతో మేము సిద్ధంగా ఉన్నామని కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు ఎన్ని రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు ఎన్ని అనే విషయాలను సర్పంచ్‌లను అడిగితే చెపుతారని అన్నారు. కేటిఆర్ కేంద్రంపై చేసిన ఆరోపణలను ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, చర్లపల్లి సుధాకర్‌రెడ్డి, మీస శంకర్, కిట్టు, కళ్యాణ్, వేణు, అజయ్, బాలాజీ తదితర నాయకులు పాల్గొన్నారు.

# డిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**చందుర్తి, ప్రభాతవార్త :** డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ 2023 సంవత్సర క్యాలెండర్, డైరీలను చందుర్తి మండల విద్యావనరుల కేంద్రంలో నోడల్ ఆఫీసర్ బోయినపల్లి తిరుపతి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణలు బుధవారం ఆవిష్కరించారు. డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు వంగ తిరుపతి ఆధ్వర్యంలో ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నోడల్ అధికారి తిరుపతి మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో ప్రవేశపెట్టిన ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమ విజయవంతానికి ప్రతిఒక్క ఉపాధ్యాయులు కృషిచేయాలని పాఠశాలకు కావల్సిన కల్పన విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నప్పటికీ, ఉపాధ్యాయులుగా మన బాధ్యతను విస్మరించకుండా విద్యార్థుల విద్యా పురోగతికి తోడ్పడాలని సూచించారు. డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు వంగ తిరుపతి మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలు ఎక్కడవేసిన గొంగలి అక్కడే అన్నట్లుగా ఉన్నాయని, ఉపాధ్యాయులు గత కొన్ని సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియలో ఎలాంటి కదలికలు లేదని వెంటనే బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని, ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న మూడు డిఎలను వెంటనే ప్రకటించాలని, ఉపాధ్యాయులకు సంబంధించిన డిఎ ఏరియర్స్ పిఆర్సి ఏరియర్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పాత పిఆర్సి గడువు ముగుస్తున్నందున కావున వెంటనే ఐఆర్ ప్రకటించి పిఆర్సి కమిషన్ నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చందుర్తి, రుద్రంగి మండలాల అధ్యక్షులు ములుకుంట్ల శ్రీనివాస్, అంబటి శంకర్, ప్రధాన కార్యదర్శి గుండబోయిన శ్రీనివాస్, గడప రఘుపతిరావు, గుడిమల్ల సురేష్, మెట్ట మహేష్, కదారి నరేష్, సైల మహేష్, కటుకం అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్‌ను సందర్శించిన సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

– చిక్కాలను ఘనంగా సత్కరించిన ఎంపీపీ పడగల మానస



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండల పరిషత్ కార్యాలయాన్ని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు సందర్శించారు. సెస్ చైర్మన్‌గా మొదటిసారి మండల పరిషత్‌కు వచ్చిన చిక్కాల రామారావుకు మండల పరిషత్ అధ్యక్షురాలు పడగల మానస, మండల ఎంపిటిసిలు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయానికి విద్యుత్ లైన్‌ను ఏర్పాటు చేయాలని సెస్ చైర్మన్‌ను ఎంపీపీ కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దూరు తిరుపతి, బిఆర్ఎస్ సీనియర్ మహిళా నాయకులు పూసపల్లి సరస్వతి, మోర నిర్మల, కోడం సంధ్యారాణి, బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు బండి జగన్, మండల ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన త్యాగరాజ స్వామి ఉత్సవాలు

– ఉత్సవాలను ప్రారంభించిన ఈవో కృష్ణ ప్రసాద్



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో బుధవారం శ్రీత్యాగరాజ స్వామి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలను ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. స్థానాచార్యులు అప్పాల భీమాశంకరశర్మ ఆధ్వర్యంలో త్యాగరాజస్వామి చిత్రపటానికి ప్రత్యేక పూజలు స్వస్తి పుణ్యా వచనం చేశారు. అనంతరం పట్టణంలో నగర సంకీర్తన నిర్వహించారు. త్యాగరాజస్వామి వారి జీవిత విశేషాలపై మహేష శర్మ ఉపన్యసించారు. నరహరిశర్మ మంజుల రేవతి, అనుపమ, సతీష్ బృందాలు పంచరత్న గానాన్ని ఆలపించారు. శిఖామణి భాగవతార్ హరికథ వినిపించారు. విజయవల్లి షాంకారి నృత్య బృందం చేసిన నృత్య ప్రదర్శన అందరినీ అలరించింది. రాత్రి 9 గంటల 30 నిమిషాలకు దక్షయజ్ఞం లక్ష్మీనరసింహస్వామి నాట్య మండలి వారు చేపట్టిన పౌరాణిక నాటక ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడికి సన్మానం



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియామకమైన సంతపురి బాలకృష్ణరెడ్డి(బాలు)ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ చందుర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, మర్రిగడ్డ సర్పంచ్ నేతికుంట జలపతి, డిసిసి కార్యదర్శి ఇందూరి మధు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, ప్యాక్స్ డైరెక్టర్ శంకర్‌రెడ్డి, మర్రిగడ్డ రెడ్డి సంఘం అధ్యక్షులు దూది శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు హరీష్, ప్రశాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ నేత మృతి



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు తక్కల రాములు గత రెండు రోజుల క్రితం బైక్‌పై నుండి పడగా సిరిసిల్లలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. కాంగ్రెస్ నేత తక్కల్ల రాములు మృతి చెందడం పట్ల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, మండల కాంగ్రెస్ నేతలు వారి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ శ్రద్ధాంజలి ఘటించారు.

# బ్రాహ్మణ సంఘాల అభ్యంతరాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

## - జక్కే వీరస్వామి గౌడ్

జమ్మికుంట, ప్రభాత వార్త:

సిఎం కేసీఆర్ గీతాకార్మికుల అభివృద్ధి కొరకు గీత వృత్తిని రక్షించుట కొరకు హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీరాకేఫ్‌కు అబ్కారి శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పలువురి సూచన మేరకు వేదామృతం అనే పేరు పెట్టడం హర్షిస్తున్నామని దీన్ని బ్రాహ్మణ సంఘాల నాయకులు వ్యతిరేకించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సర్వాయిపాపన్న మోకుదెబ్బ (గౌడ సంఘం) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కె వీరస్వామి గౌడ్ మండిపడ్డారు. బుధవారం హైదరాబాద్‌లోని నీరాకేఫ్‌ను పలువురు గౌడ సంఘాల నాయకులతో సందర్శించి అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... సురా 30 కోట్ల



దేవతలే నీరాను అమృతంగా సేవించారనే విషయం బ్రాహ్మణ సోదరులు గుర్తు చేసుకోవాలని, తాటిచెట్టు కల్ప వృక్షమని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి తాళపత్ర గ్రంథాలుగా కాల జ్ఞానం తాటికమ్మలపై రాసి బావి తరాలకు అందించారని, కౌండిన్య మహా ముని వారసులైన గౌడ సోదరులు హిందువులని మనువాద వ్యవస్థను ఒంటబట్టించు కున్న బ్రహ్మణులు శూద్ర కులాలుగా సేవక కులాలుగా బహుజ నులను చూడడం మానుకోవాలని అన్నారు. ఇప్పటికే బ్రహ్మణుల వింత పోకడల వల్ల చాలా మంది హిందు వులు వేరే మతాల్లోకి వెళ్ళి పోతు న్నారని, ఇప్పటికైనా హిందు వులంతా ఒక్కటే అనే విషయాన్ని బ్రహ్మణులు గుర్తించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి విజయ్ గౌడ్, సర్వాయిపాపన్న మోకుదెబ్బ (గౌడ సంఘం) రాష్ట్ర కోశాధికారి రేగటి నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి పెద్ద బిడ్డ సీఎం కేసీఆర్

## -బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేవయ్య

కోనరావుపేట,ప్రభాతవార్త



పేదింటి పెద్ద బిడ్డగా సీఎం కేసీఆర్ ఉంటున్నాడని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య అన్నారు.బుధవారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన ముగ్గురికి సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు మెరుగైనా వైద్య సేవలందించేందుకు సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి నిధులు కేటాయిస్తున్నాడని అన్నారు. అదేవిధంగా నిరుపేద ఆడపడుచులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ లాంటి పథకాలను వారికి ఎంతో అండగా నిలుస్తున్నాయని అన్నారు. రైతులకు అండతో పాటు సబ్బండ వర్గాలకు అండగా సీఎం కేసీఆర్ నిలుస్తున్నాడని అన్నారు.గ్రామానికి చెందిన డి.రమేష్‌కు రూ.16 వేలు, డి.లక్ష్మికి రూ.24 వేలు, రజియా బేగంకు రూ.17 వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కదిరే శ్రీనివాస్,ఉపసర్పంచ్ దొంతరవేణి శ్రీనివాస్‌గౌడ్,రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు గోగు ప్రతాపరెడ్డి,బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వెంగళతిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవి, దేవయ్య,శివతేజ తదితరులు ఉన్నారు.

# స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో " మాతృ సమ్మేళనం "

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సంక్రాంతి, స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా ముందస్తు ముగ్గుల పోటీలు, మాతృ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ గణతి, డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు అయిత రమాదేవి పాల్గొని మాట్లాడుతూ..... సమాజంలో మహిళలు ముఖ్య పాత్ర పోషిస్తూ కుటుంబంతో పాటు సమాజాన్ని చైతన్య పరుస్తూ మొదటి వరుసలో ఉంటుందని, అలాంటి అమ్మకి మనందరం బానిసలమే అని, అలాంటి మాటను గౌరవించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్ష కార్యదర్శులు ఆవాల రాజారెడ్డి, ఆకుల రాజేందర్, ఉపాధ్యక్షులు గుండా తిరుపతయ్య, ప్రబంధకారిని కార్యదర్శి దాసరి రవీందర్, సందిరి సారంగపాణి, గర్రెపల్లి నిరుపమ మాతాజీలు దాసరి విజయ, కేతిపల్లి రమాదేవి, గుండ సునీత, పద్మ, నిరోషా, శ్రీలత, సుజాత, తేజస్విని, సౌందర్య, స్వరూప, ఆవారిని ఆచార్యులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలు

మల్యాల, ప్రభాత వార్త:



స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర డిజిపి, జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు మల్యాల మండలం తాటిపల్లిలోని బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం మూడు మండలాల క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మల్యాల, కొడిమ్యాల, పెగడపల్లి మండలాలకు చెందిన ఎంపికైన రెండు గ్రూపులకు కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఇందులో మొదటి, రెండు స్థానంలో గెలుపొందిన వారికి స్వామి వివేకానంద జయంతి సందర్భంగా బహుమతులు అందజేయడం జరుగుతుందని మల్యాల ఎస్ఐ మంద చిరంజీవి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నూకపల్లి ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం నూకపల్లి మోడల్ స్కూల్ లో 2023 - 24 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో 100 సీట్లకు ప్రవేశం పొందడానికి 7వ తరగతి నుండి 10వ తరగతి ప్రవేశానికి గత విద్యా సంవత్సరంలో మిగిలిన సీట్లకు గాను ప్రవేశం పొందడానికి ఈనెల 10 నుంచి ఫిబ్రవరి 15వ తేది ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మల్యాలమండల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డి. సరితా దేవి తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, బిసి, ఎస్‌సి, ఎస్‌టి, దివ్యాంగులు, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు రూ. 125 ఇతరులు రూ. 200 ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు ఏప్రిల్ 16వ తేది ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు 7 నుంచి 10వ తరగతి వరకు మిగిలిన సీట్లకు ఏప్రిల్ 16వ తేది ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఆదర్శ పాఠశాల, నూకపల్లిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కాగా ఏప్రిల్ 8 నుంచి వెబ్‌సైట్‌లో హాల్ టికెట్లు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఇంగ్లీష్ మీడియంలో చదువు, ఉచిత పుస్తకాలు, మధ్యాహ్న భోజనం యూనిఫారాలు వంటి సదుపాయాలు ఉంటాయని తెలిపారు. కాగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు కళాశాలలో దరఖాస్తు కాపీ, ఆధార్‌కార్డు, కులం కాపీ, ఆదాయ ధృవీకరణ జిరాక్స్ కాపీలతో పాటు ఒక పాస్ పోర్ట్ సైజు ఫోటోను ఇచ్చి పేరును నమోదు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సరిత దేవి తెలిపారు.

# బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

## -- తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషనర్ సభ్యులు అనుమాండ్ల శోభారాణి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ ఆధ్వర్యంలో బాలల హక్కులు, బాలల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయాల స్పెషల్ ఆఫీసర్స్ కి శిక్షణ కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మండల కస్తురిబా గాంధీ బాలికల విద్యాలయం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషనర్ సభ్యురాలు అనుమాండ్ల శోభారాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... బాలల హక్కులు వాటి పరిరక్షణ చట్టాలైన జెజె యాక్ట్ 2015 చట్టం పోక్సో 2012 చట్టం,చైల్డ్ ప్రొటెక్షన్ పాలసీ, బాల్య వివాహాల నిరోధ చట్టం 2006 వంటి వాటి పైన అవగాహన కల్పించారు. బాలలకు ఏదైన ఆపద ఉంటే 1098 ఉచిత నంబర్‌ను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబితా, డిఈవో జనార్ధన్ రావు, జిల్లా చైల్డ్ లైన్ 1098 కో ఆర్డినేటర్ ఆవుల సంపత్, సిడబ్ల్యూసి సభ్యులు కళింగ శేఖర్, ఏసిడిపి ఓ. మనమ్మ, ఐసిపిఎస్‌జిసిడిఓ కృపారాణి, ఇంచార్జీ సిడిపిఓ శాంతి, సోషల్ వర్కర్ రమేష్, కెజిబివి స్పెషల్ ఆఫీసర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అబ్బురపరిచిన భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ విన్యాసాలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఈనెల 04 నుండి 10 వరకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 18వ జాతీయ జంబోరి రాజస్థాన్ రాష్ట్రంలోని పాలీ జిల్లా రోహిత్‌లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఈనెల 4న సాయంత్రం 4 గంటలకు భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ప్రారంభించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వావిలాల నుండి స్కౌట్ మాస్టర్ ఆడిగొప్పుల సదయ్యతో పాటు ఇద్దరు స్కౌట్లు ఐలాపురం శ్రీచరణ్, బొద్దుపల్లి రాకేష్, చెల్పూరు స్కౌట్లు పూదరి వినయ్, పింగిళి యశ్వంత్ రెడ్డి ఈ జంబోరిలో పాల్గొన్నారు. నలుగురు స్కౌట్లు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను తెలిపే వివిధ కృత్యాలలో పాల్గొనడంతో పాటు, సాహస కృత్యాలతో పాల్గొనిఅవార్డులు గెలుచుకున్నారని కరీంనగర్ జిల్లా కాంటింజెంట్ లీడర్‌గా వ్యవహరించిన ఆడిగొప్పుల సదయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కౌట్లు వివిధ రాష్ట్రాల జానపదకళలు, ఆహారపుటలవాట్లు, వేషధారణ మొదలైనవి అవగాహన చేసుకున్నారు. వివిధ రాష్ట్రాల స్కౌట్లతో స్నేహబంధం ఏర్పరచుకున్నారు. రాజస్థాన్‌లోని ప్రముఖ స్థలాలైన జోద్‌పూర్ ఖిల్లా, ఉమేద్ భవన్ ప్యాలెస్ మ్యూజియం, థార్ ఎడారిలను సందర్శించారు. వారం రోజుల పాటు 5 డిగ్రీల చలిలో టెంట్లలో ఉంటూ, ఇతర రాష్ట్రాల స్కౌట్లతో మమేక మయ్యారు. జాతీయ జంబోరిలో పాల్గొని వివిధ అవార్డులు, బ్యాడ్జీలను సాధించిన స్కౌట్లను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కెపి నరేందర్ రావు, ఎస్. అంజయ్యలు ఇతర ఉపాధ్యాయులు, జిల్లా కార్యదర్శి కంకణాల రాంరెడ్డి, శిక్షణ కమీషనర్ షరీఫ్ అహ్మద్ అభినందించారు.

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కాపువాడలో ఇటీవల మృతి చెందిన ఆకుల లింగారెడ్డి ఇంటికి హుజూరా బాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ వెళ్ళి మృతుని కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. మృతుని చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బ్లూ బీమ్ యూత్ అన్నిట్లో ముందే

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

తలమడుగు మండల కేంద్రంలో బ్లూ బీమ్ యూత్ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో మండలంలో పలు సేవా కార్యక్రమాలు మహానీయుల జయంతి వేడుకలను ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి హరితహారం పనులలో ప్రతి ఒక్క పనుల్లో ముందుంటో యువజన సంఘంలో భాగంగా ప్రజల అభివృద్ధికై ఎల్లవేళలా కృషి చేస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు పోతున్న బ్లూ బీమ్ యూత్ గత మూడు సంవత్సరాల నుంచి స్వతంత్ర ఉద్యమంలో పాలుపంచుకొని అమరులైన వీరులను స్మరించుకుంటూ రాసినటువంటి అంబేద్కర్ ఆశయాల సాధనకై ఎల్లవేళల కృషి చేస్తూ మహానీయుల జయంతి వర్ధంతి వేడుకలను ప్రజల దృష్టికి తీసుకు వెళ్తూ సొంత డబ్బులతో అనేక కార్యక్రమాలు సేవలు ప్రజలకు అందిస్తూ తలమడుగు ప్రజల మనసుల్లో బ్లూ బీమ్ యూత్ పేరు తెలియని వ్యక్తి లేకుండా వారి సేవ కార్యక్రమాలు ఉంటున్నాయి. బ్లూ బీమ్ యూత్ వార్షికోత్సవ సందర్భంగా కూడా పలు సేవ కార్యక్రమాలు చేస్తూ మండలంలో ఉన్న వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాలు బుద్ధ విహారు ఉన్న చోట పండ్లు ఫలాహారాలు అన్నదాన కార్యక్రమాలు చేస్తూ మరికొన్ని యువతులకు ఆదర్శంగా బ్లూ బీమ్ యూత్ నిలుస్తుంది.

## ఘనంగా ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ వర్ధంతి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:




హైమన్ డార్ఫ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం (టీఏవీఎస్) జిల్లా అధ్యక్షులు తుంరం ఈశ్వర్ కార్యదర్శి బైరి సోమేశ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని టీఏవీఎస్ కార్యాలయంలో హైమన్ డార్ఫ్ దంపతులకు ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కుమురంభీం జల్ జంగల్ జమీన్ కోసం చేసిన పోరాటానికి ఆ నాటి నైజాం ప్రభుత్వ ఆధ్యాయానికి హైమన్ డార్ఫ్ ఉమ్మడిఆదిలాబాద్ జిల్లాకు పంపింది ఆయన ఇక్కడి ఆదివాసీల సమస్యలను ప్రభుత్వానికి పంపి సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కనక మలుకు, ఆడ అర్జున్, కుర్సెంగా మారుతి, పూసం గణేష్, కుంరం దీపక్ పాల్గొన్నారు.

## క్రికెట్ విన్నర్‌గా ముల్కల్ల జట్టు

హాజీపూర్, ప్రభాతవార్త:



మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకొని గత వారం రోజులుగా వెరబెల్లి రఘునాథ్ రావు పౌండేషన్ ఆధ్వర్యంలో హాజీపూర్ మండలంలో బుగ్గగట్టు హనుమన్ విగ్రహం ఎదురుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ముగిసాయి. ఈ టోర్నమెంట్‌లో మండలం నుండి 15జట్లు పాల్గొనగా ఫైనల్ మ్యాచ్ ముల్కల్ల జట్టుకు, టికన్నపల్లి జట్టుకు మధ్య జరుగగా ముల్కల్ల జట్టు విన్నర్‌గా నిలిచింది. రన్నర్‌గా టికన్నపల్లి జట్టు నిలిచింది. పోటీల ముగింపు కార్యక్రమానికి బీజేపి పార్టీ జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ రావు పాల్గొని విన్నర్ జట్టుకు 10వేల రుపాయాలు బహుమతి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువతకు అన్ని రంగాల్లో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి పార్టీ నాయకులు పెద్దపల్లి పురుషోత్తం, మోటపలుకల తిరుపతి, మాధవరపు వెంకటరమణ రావు, అరెందుల రాజేష్, కోట సాయినవీన్, చౌతకారి రాకేష్, బోయిని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ సంఘం కమిటీ ఎన్నిక

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



మండలంలోని ముత్నూర్ గ్రామం హనుమాన్ ఆలయంలో విశ్వకర్మ వడ్రంగి సంఘం ఎన్నికలను ఆ సంఘం జిల్లా నాయకులు కిష్టయ్య, అశోక్‌లు బుధవారం నిర్వహించారు. మండల అధ్యక్షులుగా సీతారాములు, ప్రధాన కార్యదర్శి రాజన్న, ఉపాధ్యక్షులు సత్తయ్య, రవీందర్, సంయుక్త కార్యదర్శులు శశివర్ధన్, రోహిత్, కోశాధికారి శంకర్, సభ్యులుగా కుమార్, పవన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా జిల్లా నాయకులు కిష్టయ్య, అశోక్‌లు మాట్లాడారు. విశ్వకర్మ (వడ్రంగి) కుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

## ఘనంగా లాల్ బహుదూర్ శాస్త్రీ వర్ధంతి

ఉట్నూర్, ప్రభాతవార్త:



లాల్ బహదూర్ శాస్త్రి వర్దంతిని పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలో హస్నాపూర్ గ్రామంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో 57వ వర్ధంతి సందర్భంగా లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా జరుపుకోవడం జరిగిందని జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సునీల్ జాదవ్ మాట్లాడుతూ లాల్ బహదూర్ శాస్త్రి ఈ దేశానికి అనేక సేవలు అందించారని జై జవాన్ జై కిసాన్ నినాదంతో అటూ భారత సైనిక వ్యవస్థను పటిష్ట పర్చుడం, అదేవిధంగా దేశంలో రైతులను ఆదుకోవడం అనేక సంక్షేమ పథకాలను, సంస్కరణలు, తీసుకొచ్చి ఈ దేశాన్ని మొదటి స్థానంలో నిలిపిన ప్రధాన మంత్రి అని వారు కొనియాడారు. ఈకార్యక్రమంలో జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ జావిద్, గ్రామ అధ్యక్షులు జావిద్, నాయకులు దస్తగిరి, గుర్నులే జనార్ధన్, షరీఫ్, అబ్దుల్ రహీం పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరంలాంటిది

### -ఎంపీపీ రాథోడ్ సజన్

నేరడిగొండ, ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి సహాయ నిధి పేద మధ్య తరగతి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంపీపీ రాథోడ్ సజన్ అన్నారు. గురువారం మండల ఎంపీపీ కార్యాలయ ఆవరణలో అర్హులైన లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఎంపీపీ రాథోడ్ సజన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని, దేశంలో ఎక్కాడలేని సంక్షేమ పథకాలు కేసీఆర్ అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీతో పాటు మాజీ ఏఎంసీ చైర్మన్ దావుల భోజన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శివారెడ్డి, నాయకులు చంద్రశేఖర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

## ఉచిత శిక్షణను గిరి యువత సద్వినియోగం చేసుకోవాలి

### -ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె. వరుణ్‌రెడ్డి

ఉట్నూర్, ప్రభాతవార్త:



పోలీసు కానిస్టేబుల్, ఎస్సై మెయిన్స్ పరీక్షల కోసం గిరిజన యువతకు 3నెలలు ఉచిత భోజనం, వసతితో కూడిన శిక్షణ అందించడం జరుగుతుంద ఐటీడీఏ పీఓ కె.వరుణ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు ఫిజికల్ ఫిటిసెన్ (పార్ట్-2)ఉత్తరులైన గిరిజన అభ్యర్థులు తమ యొక్క ఫిజికల్ టెస్ట్ ఆడ్మిట్ కార్డుతో పాటు, ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ ఒరిజినల్ సర్టిఫికెట్లు, కుల, ఆదాయ, ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, ఒక పాస్ పోర్ట్ సైజు ఫొటోతో ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్ యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో అడ్మిషన్లు తీసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 789 3616392, 9493535052 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో గిరిజనుల బతుకులు ఛిత్రం

### -జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ చైర్మన్ సెడ్మాకి ఆనంద్‌రావ్

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ప్రభుత్వాల హయాంలో ఆదివాసుల గోసలు వర్ణనాతీతమని జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ చైర్మన్ సెడ్మాకి ఆనంద్‌రావ్ అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో ఐటీడీఏ ద్వారా గిరిజనులకు ఎన్నో రకాల సంక్షేమ పథకాల సౌకర్యాలు ఇచ్చే వారన్నారు. ఇప్పటికే ప్రతి గూడెంలో ఇందిరమ్మ ఇల్లు కనిపిస్తున్నాయని, కానీ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఎక్కడ కనిపిస్తాలేవని ఎద్దేవా చేశారు. అటవీ హక్కు పత్రాలు ఇస్తామంటూ కాలం ఎల్లదీస్తూ గిరిజనులను మోసం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాటాలు చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్క గిరిజనుడు నడుం బిగించాలని కోరారు.

## ఆదిలాబాద్ సాఫ్ట్‌బాల్ మహిళల జిల్లా జట్టు

నేరడిగొండ, ప్రభాతవార్త:

నిర్మల్ జిల్లాలో ఎన్‌టీఆర్ మినీ స్టేడియంలో 11నుంచి 13వరకు 9వ సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ చాంపియన్ షిప్ మహిళాలా జరగబోయే



పోటీలలో పాల్గొనున్నట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అధ్యక్ష, కార్యదర్శిలు జాదవ్ అనిల్ గస్కంటి గంగాధర్ తెలిపారు. ఈ జట్టుకు కోచ్‌గా రాధేశ్యం అనిల్, మేనేజర్‌గా జి. మోహన్, కె. నాగరాజ్‌లు వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. కెప్టెన్‌గా ఒరగంటి అఖిల, నేరడిగొండ ఓ అక్షయ, నేరడిగొండ ఎస్. తేజశ్వేని, పార్డి ఎం. అరుషి, కిష్టాపూర్ పి. ఆర్తి బంధం, ఆర్. గౌతమి, బుగ్గారం ఆర్. అఖిల, బుగ్గారం ఎస్. అక్షయ, సోనాల కె. నిఖిత, ఇషపూర్ జె. మౌనిక, గైయాదపల్లి, డి. కీర్తి థాంతోలి, పి. జ్యోతి ఆదిలాబాద్ కె. ఆశమ్మ, ఆదిలాబాద్ పి. భాగ్యలక్ష్మి, ఆదిలాబాద్ జె. కావేరి, పరిమండల్ అడనున్నారని తెలిపారు.

# గిన్నిస్ బుక్ చోటు కోసం సైకిల్ పై దేశ పర్యటన

మంచిర్యాల,ప్రభాతవార్త:
నాగపూర్‌కు చెందిన దిలీప్ భరత్ భారతదేశం కోసం అమరులైన వారిని స్మరిస్తు భారతదేశం గొప్పతనాన్ని ప్రజలకు అవగాహన కల్పిస్తు భారత దేశమంతా సైకిల్ యాత్రలో తిరుగుతు మంచి ర్యాల వైపు నుండి వెళ్తున్న దిలీప్ భరత్‌కు మంచి ర్యాల హైటెక్ సిటీ వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మదుపు రాంప్రకాష్, చెట్ల రామ య్య, చుంచు గురువయ్య, మల్లికార్జున్ అసోసి యేషన్స్ కమిటీ సభ్యులు కాలనీవాసులు కలిసి హైటెక్ సిటీ ఓపెన్ జిమ్ గ్రౌండ్లో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మదుపు రాంప్రకాష్ మాట్లాడుతు నాగపూర్ మున్సిపల్‌లో ఉద్యోగం చేసే దిలీప్ భరత్(55) 2022 ఆగస్టు 5న తన స్వస్థలమైన నాగపూర్ నుండి తన సైకిల్ ప్రయాణాన్ని మొదలు పెట్టారు. కుటుంబానికి ఇబ్బందులు ఏర్పడాకుండా ముందు జాగ్రత్తగా ఏడాదికి సరిపడే నిత్యవసర సరుకులను సిద్ధం చేసి ఉద్యోగానికి సెలవు పెట్టారు. బుధవారం ఉదయం మంచి ర్యాలకు చేరుకున్నారు. సాధారణ సైకిల్ పై జాతీయ



జెండాలను బిగించుకొని పర్యటనను కొనసా గిస్తున్నారు. కేంద్రంలో అమలు చేసే పలు సంక్షేమ పథకాలను వాటి వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు అవగాహన పెంచుతూ అదే సమయంలో దేశ రక్షణ కోసం అమరులైన వీర జవాన్లను స్మరిస్తూ దేశంలో అన్ని రాష్ట్రాలను చుట్టాలని అన్ని రకాల సంస్కృతి సాంప్రదాయాలను తెలుకోనేందుకు ప్రయత్నం చేస్తున్నారు. భారతదేశం అంతట 45వేల 700కిలో మీటర్ల దూరం ప్రయాణించి గిన్నిస్ బుక్ రికార్డు సాధించాలనే తన ధ్యేయమని ఇటువంటి వారిని భారత దేశంలో ఉన్న ప్రజలందరు సపోర్టు చేయాలని ఏ జిల్లాకు వచ్చిన ఆ జిల్లాకు సంబంధించిన ప్రజలు ఆశ్రయాన్ని కల్పిస్తు సపోర్టు చేయాలని కోరారు. దిలీప్ భరత్ మాట్లాడుతు అన్ని రాష్ట్రాలలో జిల్లాలో అందరు సపోర్టు చేస్తున్నారాని మంచిర్యాల హైటెక్ సిటి కాలనీ వాళ్లు నన్ను గుర్తించి సన్మానించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైటెక్ సిటి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కాలనీ వాసులు పాల్గొని అభినందించారు.

# ఉచిత రేషన్ బియ్యం తక్షణమే పేద ప్రజలకు అందించాలి

**-బీజేపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ డిమాండ్**

మంచిర్యాల,ప్రభాతవార్త:
జనవరి నెల రెండో వారం వచ్చిన కూడా సంక్రాంతి పండుగ దగ్గరకి సమీపిస్తున్న వేళ ఇప్పటి వరకు పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా ఉచితంగా రేషన్ బియ్యం అందించడం ప్రారంభించకపోవడంతో ఈ రోజు బీజేపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ జిల్లా కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం భారతీయ జనతా పార్టీ జిల్లా క్యాలెండర్‌ను బీజేపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కరోనా సమయంలో అండగా ఉండటానికి గతంలో ఇచ్చిన 5కిలోల బియ్యానికి అదనంగా మరోక 5కిలోలు ఇస్తూ మోది ప్రభుత్వం పేద ప్రజలను ఆదుకుంటే మరో వైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల రెండో వారం వచ్చిన ఉచిత రేషన్ బియ్యం పంపిణీ ప్రారం భించ కపోవడం పేద ప్రజల పొట్ట కొట్టడమే అవు తుంది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక్క క్కోరికి ఉచితంగా 10 కిలోలు అందిస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం గత



నెల, ఈ నెల పేద ప్రజలకు ఉచిత బియ్యం అందించడం లేదు అని అన్నారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న వేళ పేద ప్రజలు తమ ఇంట్లో పిండి వంటలు చేసుకుందమన్న ఈ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి వల్ల పేదలు పండుగ జరుపుకోలేని పరిస్థితి ఏర్పడింది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 13లక్షల మెట్రిక్ టన్నుల 4300కోట్లతో ఉచిత రేషన్ బియ్యం రాష్ట్రానికి అందిస్తే ఈ రాష్ట్రప్రభుత్వం మాత్రం ఆ బియ్యాన్ని రాష్ట్ర ప్రజలకు అందివంకుండా అడ్డుకుంటుందని అన్నారు. ఎప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి తక్షణమే బియ్యం పంపిణీ ప్రారంభించి ప్రతి ఒక్కరికి 10కిలోల రేషన్ ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజినీష్ జైన్, తుల ఆంజనేయులు, పెద్దపల్లి పురుషోత్తం, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, తోట మల్లికార్జున్, జోగుల శ్రీదేవి, కువాడి సతీష్, గుర్రాల లావణ్య, గోదారి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ లక్ష్యంతో కుల సంఘాలు

**-మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారాం**

నస్పూర్,ప్రభాతవార్త:
తెలంగాణలో అత్యధికంగా ఉన్న మున్నూరు కాపులు అంతా ఐక్యతతో బలోపేతం కావాలని,



రాజకీయ లక్ష్యంతోనే కుల సంఘాలు బలోపేతం అవుతాయని తెలంగాణ మున్నూరు కాపు సంఘం(పటేల్స్)రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం పిలుపు నిచ్చారు. బుధవారం నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో నస్పూర్ పట్టణ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు బండారి సుధాకర్ అధ్యక్షతన మంచిర్యాల జిల్లా మున్నూరు కాపు కులస్తుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా స్థాయి మున్నూరు కాపు సంఘం 2023 క్యాలెండర్‌ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లే భూమేష్, నస్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, యూత్ జిల్లా అధ్యక్షుడు సురేష్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపులు ఐక్యతతో ఉంటే రాజకీయంగా రా ణించగలరు గుతున్నారన్నారు. మున్నూరు కాపు లను ఐక్యం చేయడంలో క్యాలెండర్ ఎంతగానో ఊతమిస్తుందని వారు అబి ప్రాయపడ్డారు. మంచిర్యాల నియోజకవర్గంలో ప్రధానంగా అత్యధిక టిక్కెట్లు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని చెప్పారు.-నస్పూర్ పట్టణ మున్నూరు కాపు సమన్వయ కమిటీ ఎన్నిక

నస్పూర్ పట్టణ మున్నూరు కాపు సంఘం సమన్వయ కమిటీని బుధవారం ప్రకటించారు. కమిటీ సభ్యులుగా గుడాల మల్లేష్, సురేష్, పెంచాల శ్రీధర్,, రాళ్ళబవడి రాజయ్య, మైదం రామకృష్ణ, ఎడమల రాములను నియమించారు. ఫిబ్రవరి 5న నిర్వహించే నస్పూర్ పట్టణ మున్నూరు కాపు సంఘం సమ్మేళనం విజయవంతానికి సభ్యులు కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు నల్ల శంకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పూదిర కుమార్, మద్రి రాజమౌళి, మున్నూరు కాపు సంఘం జిల్లా అధికార ప్రతినిధి భాస్కర్ల రాజేశం, నాయకులు పానగంటి సత్తయ్య, బొడ్డు తిరుపతి, వడాల రవిందర్, పెంచాల వేణు, సకినాల నర్సయ్య, అడె మధుకర్, ఆకుల లక్ష్మణ్, గుమ్మడి తిరుపతి, రాళ్ళబండి రాజన్న, మిట్టపల్లి శ్రీనివాస్‌రావు, రౌతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

ముథోల్, ప్రభాతవార్త :
ముథోల్ మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. 2023 ,24 సంవత్సరానికి సంబంధించిన గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై పంచాయతీ కార్యదర్శులు, లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులకు డిఎల్పీవో శివకృష్ణ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపి డిఓ సురేష్‌బాబు, ఎంపివో అమీర్‌ఖాన్, ఏపిఎం అశోక్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ఆక్తర్ రాజేష్, ఏఓ ఆజ్మీర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





# ఉపాధ్యాయుల బదిలీలను, ప్రమోషన్లను త్వరగా చేపట్టాలి

**టియూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సదాశివ్**


తిర్యాని,ప్రభాతవార్త:



ఉపాధ్యాయుల బదిలీలను ప్రమోషన్లను వెంటనే చేపట్టాలని టియూ టిఎఫ్ కుమ్రంభీం జిల్లా ప్రధాన కార్యదర్శి పి సదాశివ్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం తిర్యాని మండల కేంద్రంలో టియూటిఎఫ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 317జివో కారణంగా ఉపాధ్యాయులు తీవ్రమైన మానసిక సంక్షోభం అనుభవిస్తున్నారన్నారు. స్థానికతను పాటించకుండా సీనియారిటిని మాత్రమే పరిగణలోకి తీసుకోవడం వల్ల భార్య భర్తలు వేరు వేరు జిల్లాల్లో సుదూర ప్రాంతాల్లో విధులు నిర్వహించాల్సి వస్తుందన్నారు.అంతేకాకుండా వెనుకబడిన జిల్లా అయిన కుమ్రంభీం జిల్లాకు జూనియర్లను కేటాయించడం కారణంగా స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పోతున్నాయన్నారు. అందువల్ల విడతల వారిగా టైంబాండ్ పిరియడ్‌లో వివిధ జిల్లాలకు చెందిన ఉపాధ్యాయులను వారి వారి సొంత జిల్లాలకు బదిలీలు చేయడం వల్ల జరిగిన నష్టాన్ని పూర్తి చేయాలని ఆయన కోరారు.బ్లాక్ చేయబడిన 13 జిల్లాలపై బదిలీ నిషేదాన్ని తొలగించి మరోమారు మ్యూచివల్ ట్రాన్స్‌ఫర్స్ అంశాన్ని పరిశీలించాలన్నారు.ఈ కార్యక్రమంలో టియూటిఎఫ్ గౌరవ అధ్యక్షులు జి జనార్దన్,జిల్లా కార్యదర్శి ఏ రవీందర్,టియూటిఎఫ్ మండల అధ్యక్షులు కె ప్రవీణ్ కుమార్,కోశాధికారి ఎ దేవ్‌షా,కె దొందేరావు,ఎ సంపత్,ఎన్ పర్వత్‌రావు,కె విజయ్,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కేఓసి గనిని సందర్శించిన కోల్ ఇండియా స్టార్ రేటింగ్ సభ్యులు

రామకృష్ణపూర్,ప్రభాతవార్త:



భారత దేశంలో ఉన్న 504 బొగ్గు గనులలో 2019-20కి గాను కేంద్ర ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ కోల్ వారు నిర్వహించిన స్టార్ రేటింగ్ మైన్‌లో ఫైవ్ స్టార్ రేటింగ్ మైన్‌గా ఆర్కే వన్ ఏ గని అగ్రగామిగా నిలిచింది. 2021-22 గాను స్టార్ రేటింగ్ ఇన్స్పెక్షన్ టీమ్ బుధవారం రోజున ఆర్కే వన్ ఏ గనిని సందర్శించారు. స్టార్ ఇన్స్పెక్షన్ టీమ్ సభ్యులు సుబ్రమణ్యం, సాంబయ్య, మోహన్‌రావు, చంద్రశేఖర్, దిలీప్ కుమార్ దాస్ ఆధ్వర్యంలో గనిని పర్యవేక్షించి అధికారులతో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంద మర్రి ఏరియా జీఎం చింతల శ్రీనివాస్,గని మేనేజర్ శ్రీధర్ రావు, సీనియర్ అండర్ మేనేజర్ రవి, గని వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస్, పిఓ కార్తిక్, పిట్ సెక్రటరీ బండారి భిక్షపతి, వినయ్‌కుమార్, అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# నేడు కంటి వెలుగు పై అవగాహన

హాజీపూర్, ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో మహ్మద్ అబ్దుల్‌హై బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18 నుంచి కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం కానుందని పేర్కొన్నారు.

# విజయవంతంగా ముగిసిన రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేయిర్

**- ముగింపు వేడుకల్లో పాల్గొన్న మంత్రి అల్లోల, కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు**
**- ఆకట్టుకున్న సాంస్కృతిక నృత్యాలు**
**- అబ్బురపరిచిన విద్యార్థుల ప్రదర్శనలు**
**- విద్యార్థులను అభినందించిన జిల్లా ఎస్పీ**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

నిర్మల్ కేంద్రంలోని కొండాపూర్ సమీపంలో గల సేయింట్ థామస్ పాఠశాలలో



కొనసాగుతున్న రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫేయిర్) బుధవారం రోజు ముగిశాయి. గత మూడు రోజులుగా కొనసాగుతున్న ఈ సైన్స్ ఫేయిర్‌లో విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు అందరిని అబ్బురపరిచాయి. ఈ విద్యా, వైజ్ఞానిక ముగింపు వేడుకల్లో రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుంచి మొత్తం 708 మంది విద్యార్థులు, 708 మంది గైడ్ ఉపాధ్యాయులు, 33 జిల్లాల నుంచి జిల్లా వైజ్ఞానిక అధికారులు పాల్గొన్నారు. మొత్తం 451 ప్రదర్శనలు సైన్స్ ఫేయిర్‌లో 36 గదులలో ఏర్పాటు చేశారు. ఈ మొత్తం 257 ప్రదర్శనలు ఇన్స్పైర్ బ్లాక్‌లో 14 గదులత పాటు సెమినార్ హాల్లో ఏర్పాటు, 29 ఉపా ధ్యాయుల ప్రదర్శనలు, 5 ఛాత్ర ఉపాధ్యాయ ప్రదర్శ నలు, 23గిరిజన పాఠశాలల ప్రదర్శనలు కఊడా ఏర్పాటు చేశారు.



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా నిర్మల్ జిల్లాకు విద్యావైజ్ఞానిక ప్రదర్శన రావడం ఎంతో గొప్ప విషయమన్నారు. విద్యార్థుల ప్రదర్శనలు అందరిని ఎంతో ఆకట్టుకున్నాయని అన్నారు. అందరు అధికారుల సమన్వయంతో ఈ సైన్స్ ఫేయిర్‌ను విజయవంతంగా ముగించుకున్నామని అన్నారు. విద్యార్థుల మేధస్సును బయటకు తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. అలాగే ఈ సైన్స్ ఫేయిర్‌లో స్మార్ట్ బైక్ లో విద్యార్థులు ప్రదర్శించిన విధానం జిల్లా ఎస్పీని ఆలోచింపచేసింది. దీంతో జిల్లా ఎస్పీ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ, అదనపు కలెక్టర్ హేమంత్‌బోర్కడే, ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, డిఈవో రవీంధర్, 33 జిల్లాల విద్యార్థులు, గైడ్ టీచర్లు, సెక్టోరియల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ హైస్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

*బెల్లంపల్లి,ప్రభాతవార్త:*



హిందువుల ముఖ్య పండుగల్లో ఒకటైనా పండుగ భోగభాగ్యాలను ప్రసాదించే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్థానిక బెల్లంపల్లిలోని శ్రీరామ హైస్కూల్‌ల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ప్రైమరీ,ప్రి ప్రైమరీ విద్యార్థులు హరిదాసులు, రైతులు, పల్లెటూరి ఆడపడుచులు మొదలైన చక్కటి సంప్రదాయయ వేషదారణతో పాఠశాలకు వచ్చి, గాలిపటాలను ఎగురవేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సంక్రాంతి బొమ్మల కొలువు అందరిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఎం.శ్రీధర్, డైరెక్టర్ ఎం.శ్రీవిద్య, డీజీఎం లక్ష్మణరావు, ఆర్ఐ రాజు, జోనల్ కోఆర్డినేటర్ కోటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవ్, డీన్ రవికుమార్, ప్రైమరీ ఇంచార్జీ వరలక్ష్మి, ప్రీప్రైమరీ ఇంచార్జ్ పల్లవి, పీఈటి రాంబాబు, ఎఓ వెంకటేష్‌లతో పాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి.

### మంచిర్యాల ఎమ్మేల్యే దివాకర్ రావు

*నస్పూర్ ,ప్రభాతవార్త:*

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్ రావు అన్నారు. నస్పూర్ పట్టణంలోని శ్రీ రెయిన్ బో పాఠశాల యాజమాన్యం స్పోర్ట్స్‌డే ను ఘనంగా నిర్వహించారు. బుధవారం శ్రీరాంపూర్‌లోని ప్రగతి స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే దివాకర్ రావు, శ్రీరాంపూర్ జియం బి.సంజీవరెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక, మార్షల్ ఆర్ట్స్, మార్చ్‌డ్రిల్ కార్యక్రమాలు అందరిని అలరించాయి. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్డులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, జిల్లా యువజన, క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు సురేందర్ రెడ్డి, ట్రస్మా నాయకులు రాజేంద్రపాణి. ఉపేందర్, శ్రీరేయిన్ బో పాఠశాల కరస్పాండెంట్ అమన్, ప్రిన్సిపల్ రజని, టిచర్స్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి సీఓఈ విద్యార్థికి హార్టికల్చర్‌లో సీటు

### -అభినందించిన ఎమ్మేల్యే దుర్గం చిన్నయ్య,ఆర్సీఓ స్వరూపరాణి

*బెల్లంపల్లి,ప్రభాతవార్త:*



తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్‌లేన్సీ (సిఓఈ) బెల్లంపల్లి విద్యార్థి సండే విఘ్నేష్ కాలేజ్ ఆఫ్ ఆర్టికల్చర్, మోజర్ల (వనపర్తి)లో బిఎస్సి (హానర్స్) హార్టీకల్చర్‌లో సీటు సాధించినట్లు ప్రిన్సిపల్ ఐనాల సైదులు తెలిపారు. 2022-23 విద్యాసంవత్సరానికి గాను అడ్మిషన్ కోసం ప్రొఫేసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటి నిర్వహించిన ఎంసెట్ కౌన్సిలింగ్‌లో విఘ్నేష్‌కు సీటు కేటాయించారు. ఈ సందర్భంగా విఘ్నేష్‌ను బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఫోన్ ద్వారా అభినందించారు. ఆదిలాబాద్‌కు చెందిన విఘ్నేష్ తల్లిదండ్రులు లక్ష్మణ్, నిర్మలలు కడు పేదవారు రెక్కాడితే డొక్కాడని వారి ఆర్థిక స్థితి తన బిడ్డ ఉన్నత చదువులకు పోతున్నడన్న సంతోషం కంటే డబులెట్టా కట్టేదన్న బాదే ఎక్కువ వేదిస్తుందని విఘ్నేష్ తల్లిదండ్రులు వాపోతున్నారు.

**-ప్రిన్సిపల్ ఐనాల సైదులు**

ఇంటర్మీడియట్ తర్వాత ఉన్నత చదువులు చదవడానికి ప్రభుత్వ విద్యాసంస్థలయినా కోర్సును బట్టి తక్కువలో తక్కువ గా సంత్సరానికి(రెండు సెమిష్టర్స్‌కు కలిపి) సరాసరిగా 70వేల నుండి లక్ష రూపాయల వరకు అవుతూన్నయి. ఐతే మన రాష్ట్రంలోని విద్యాసంస్థలో సీటు వస్తే ఫీజు రీయంబర్స్ ఉండటంతో కాస్త భారం తగ్గుతుంది. కానీ జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకు కలిగి నాణ్యమైన విద్యతో పాటు ఆ తర్వాత ప్లేస్‌మెంట్స్‌కు ఎక్కువ అవకాశాలున్న విద్యా సంస్థల్లో సీట్లు సాధించినప్పటికి వారి ఆర్థిక పరిస్థితులు కొన్ని సార్లు మేమే తలా ఇంత వేసుకోని ఒంత మేరకు సహాయం చేస్తున్నామని నప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు.. మరికొందరు మంచి మనస్సుతో సీటు సాధించిన పిల్లలకు కొంతమేరకు ఆర్థిక సహాయం చేస్తున్నారు. కానీ రాష్ట్రం దాటి బయటకు వెల్తున్న ఈ పేదింటి పిల్లలకు కోర్సు అయిపోయేంతవరకు ఆర్ధింగా సహకరిస్తే అద్భుతాలు జరుగుతాయనడంలో సందేహం లేదు. గతంలో ఇదే సిఓఈ నుండి సీట్లు సాధించిన విద్యార్థులకు కొందరు దాతల సహకారంతో మొదటి సంవత్సరం ఫీజులు చెల్లించారు. ప్రభుత్వమే ఏమైనా దీని మీద ప్రత్యేకంగా ఆలోచిస్తే బాగుంటుంది. అలాగే ప్రభుత్వంతో పాటు దాతలు మరింత సహకరిస్తే అద్భుతాలు సృష్టిస్తాం. మరింత మంది పేదింటి పిల్లలకు ఉన్నత చదువులకు ఎంపికయ్యేలా తీర్చిదిద్దుతాం.

# నిర్మల్ వార్త

## రబీంద్రలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు

*ముధోల్, ప్రభాతవార్త :*

ముధోల్‌లోని రబీంద్ర ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు హరిదాసులు, గంగిరెద్దుల మొదలగు వేషాలలో వచ్చి అందరిని అలరించారు. కోలాటం, సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఆసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ సంక్రాంతి అంటే కొత్త వెలుగు అని, సూర్యుడు దక్షిణాయనం నుంచి ఉత్తరాయణంలోకి ప్రవేశిస్తాడని, మకర రాశిలో ప్రవేశించడం వల్ల మకర సంక్రాంతి జరుపుకుంటామని తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పంటలు చేతికి వచ్చి, రైతులు ప్రజల్లో ఆనందం కలుగుతుందని, ఇది మూడు రోజుల పండుగగా బొగి, కనుమ, సంక్రాంతిగా జరుపుకుంటామని వెల్లడించారు. రకరకాల రంగులతో రంగవల్లులు దిద్ది వాకిలిని అందంగా అలంకరిస్తారని, పిల్లలు బోగి పండ్లు పోస్తారని, ఆ పాత వస్తువులను కాల్చి బోగ మంటలువేస్తారని తెలిపారు. ఈ పండుగ అందరి జీవితాల్లో నూతనకాంతులు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేంధర్, డైరెక్టర్ పోతన్న యాదవ్, చైర్మెన్ భీంరావు దేశాయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జిని కలిసిన మహేశ్వర్‌రెడ్డి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



గాంధీభవన్‌లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారం ఇంచార్జి శ్రీ మాణిక్ రావు థాక్రే ను బుధవారం రోజు ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటి చైర్మెన్ మహేశ్వర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రాష్ట్రంలో పార్టీ పరిస్థితి, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆయనతో మహేశ్వర్‌రెడ్డి చర్చించారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి.

### మంచిర్యాల ఎమ్మేల్యే దివాకర్ రావు

*నస్పూర్ ,ప్రభాతవార్త:*



విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్ రావు అన్నారు. నస్పూర్ పట్టణంలోని శ్రీ రెయిన్ బో పాఠశాల యాజమాన్యం స్పోర్ట్స్‌డే ను ఘనంగా నిర్వహించారు. బుధవారం శ్రీరాంపూర్‌లోని ప్రగతి స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే దివాకర్ రావు, శ్రీరాంపూర్ జియం బి.సంజీవరెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక, మార్షల్ ఆర్ట్స్, మార్చ్‌డ్రిల్ కార్యక్రమాలు అందరిని అలరించాయి. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్డులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, జిల్లా యువజన, క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు సురేందర్ రెడ్డి, ట్రస్మా నాయకులు రాజేంద్రపాణి. ఉపేందర్, శ్రీరేయిన్ బో పాఠశాల కరస్పాండెంట్ అమన్, ప్రిన్సిపల్ రజని, టిచర్స్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు దివ్వేలకు ఘన నివాళి

**- ఆదివాసి సాంప్రదాయ బద్ధంగా మార్లవాయిలో ఘనంగా 34వ డార్ఫ్ దంపతుల వర్ధంతి**

**... హాజరైన జిల్లా కలెక్టర్,జడ్పీ చైర్పర్సన్,ఎమ్మెల్యే, ఎంపి,ఐటిడిఏ పీవో, ఎస్పి, ప్రముఖులు**

**... ఆదివాసులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని పిలుపు**

జైనూర్,(ప్రభాతవార్త) :



బాహ్య ప్రపంచానికి దూరంగా ఉన్న ఆదివాసుల జీవితాల్లో వెలుగు నింపిన పుణ్య దంపతులకు ఘన నివాళి అర్పించారు. మండలంలోని మార్లవాయి గ్రామంలో ఆదివాసి సాంప్రదాయ బద్ధంగా ప్రొఫెసర్ హైమన్‌డార్ఫ్, బెట్టి ఎలిజబెత్ దంపతుల 34వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. డార్ఫ్ దంపతుల వర్ధంతికి జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, జడ్పిచైర్పర్స న్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఎంపి సోయం బాపురావు, ఐటిడిఏ పీవో వరుణ్‌రెడ్డి, ఎస్పి సురేష్‌కుమార్, ఎంపి గోడాం నగేష్‌లతో పాటు ప్రముఖులు హాజరయ్యారు. ముందుగా గ్రామ పటేల్ ఇంటి వద్ద జమ అయి అక్కడి నుండి ర్యాలీగా ఆదివాసి సాంప్రదాయ బద్ధంగా గ్రామ శివారులో ఉన్న డార్ఫ్ దంపతుల సమాధుల వద్ద చేరుకున్నారు. అక్కడ ఆదివాసి సంస్కృతి పరంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుండి కుమ్రం భీం విగ్రహం వద్ద చేరుకుని పూలమాలలు వేసి నివాళులర్పించారు. హన్మంతు మాస్టర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. ప్రొఫెసర్ హైమన్‌డార్ఫ్ దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రముఖులు మాట్లాడుతూ ఆదివాసులు విద్యావంతులుగా తయారు కావాలని, విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, ఆదివాసుల అభ్యున్నతికి ప్రభుత్వం ఎనలేని కృషిచేస్తుందన్నారు.

**సంవత్సరంలోపు పోడు రైతులకు పట్టాలు : జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**

దశాబ్దాలుగా పోడు భూములను సాగు చేస్తు జీవనం కొనసాగిస్తున్న గిరిజనులకు సంవత్సరం కాలం లోపు పట్టాలు అందుతాయని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. ప్రభుత్వం పోడు రైతులను ఆదుకునేందుకు ఇప్పటికే సర్వేలు నిర్వహించిందని, సర్వే పూర్తయిందని, సంవత్సర కాలం లోపు ఐతులకు పట్టాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

**గిరి గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు : ఐటిడిఏ పీవో వరుణ్‌రెడ్డి**

గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని ఐటీడీఏ పీవో వరుణ్‌రెడ్డి అన్నారు. గ్రామాల అభివృద్ధికి ఇప్పటికే పగడ్బందీ చర్యలు తీసుకుంటామన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద మార్లవాయి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామన్నారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటు గిరిజన అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మార్లవాయిలో గుస్సాడి శిక్షణ కేంద్రం నిర్మాణ పనులు పూర్తి చేసి శిక్షణ ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.



**పున్య దంపతుల వర్ధంతి వేదికపై రాజకీయాలు చేయడం విడ్డూరం : జడ్పీ చైర్పర్సన్ కోవలక్ష్మి**

ఆదివాసుల జీవితాల్ల వెలుగు నింపిన డార్ఫ్ దంపతుల వర్ధంతి వేదికను రాజకీయ వేదికగా మార్చేందుకు ఎంపి సోయం బాపురావు ప్రయత్నించడం విడ్డూరమన్నారు. ఆదివాసుల పట్ల ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ఉన్న ప్రేమ కేంద్రానికి ఉందాని ప్రశ్నించారు. ఆదివాసుల సంస్కృతి, సంప్రదా యాలకు స్వరాష్ట్రంలో ముఖ్య మంత్రి కేసిఆర్ సహాయంలోనే సరైన గుర్తింపు లభిస్తుందని చెప్పారు. ఆదివాసుల అభ్యున్నతికి కేంద్రం చేపట్టిన పథకాలు, నిధులు, చర్యలు ఏమని సవాల్ విసిరారు.

**సంస్కృతిని కాపాడుతూనే విద్యావంతులుగా రాణించాలి : ఎమ్మెల్యే ఆత్రం సక్కు**

ఆదివాసుల సంస్కృతి, సాంప్రదాయాలను రక్షించు కుంటు ఆదివాసి యువకులు ఉన్నత చ దువులు చదివి విద్యావంతులుగా రాణించా లన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని సూచించారు. విద్యావంతులుగా యువకులు తయారు అయితే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించుకోవచ్చని , ప్రభుత్వ పథకాల సంక్షేమ ఫలాలు పొందవచ్చని చెప్పారు.

**జీవో 3 పై కేంద్ర వైఖరే సరికాదు : మాజీ ఎంపి గోడాం నగేష్**

జీవో 3 రద్దు విషయంలో కేంద్రం పట్టించుకోవడం లేదని, కావాలనే తెలంగాణ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటని మాజీ ఎంపి గోడాం నగేష్ అన్నారు. ఆదివాసులు అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషిచే స్తుందన్నారు. ఆదివాసులు విద్యవంతులుగా తయారు కావాలని, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్లు జారి చేస్తుందని వీటిని సద్వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

**డార్ఫ్ దంపతులను దైవాలుగా భావించడం ఆదివాసుల గొప్పతనం : జిల్లా ఎస్పి సురేష్‌కుమార్**

డార్ఫ్ దంపతుల కృషిని నేటికి మరువక వారిని దైవాలుగా భావించడం ఆదివాసుల గొప్పత నమని జిల్లా పోలీసు శాఖ ఎస్పి సురేష్‌కుమార్ అన్నారు. ఆదివాసి సంస్కృతి ఎంతో గొప్పదని యువకులు విద్యావంతులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో పోలీసులు మీకోసంలో భాగంగా అనేక సామాజిక కార్యక్రమాల ద్వారా గిరిజన యువకులకు ప్రోత్సాహం కల్పిస్తున్నామన్నారు.

**డార్ఫ్ ఆశయాల సాధనకు కృషిచేయాలి : జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ భాజ్‌పాయి**

ఆదివాసుల జీవితాలు బాగుపడాలని ప్రొఫెసర్ హైమన్‌డార్ఫ్ దంపతులు ఆశించారని, ఆ మహనీయుల ఆశయాల సాధనకు ఆదివాసులు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసులు, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందితేనే డార్ఫ్ దంపతులకు సరైన నివాళి అర్పించినట్లు అవుతుందని ఆమె అభిప్రాయ పడ్డారు. ఆదివాసుల అభ్యున్నతికి అధికార యంత్రాంగం కృషిచేస్తుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరి బాయి, ఐటిడిఏ చైర్మన్ కనక లక్కెరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు, రాష్ట్ర హజ్‌కమిటి సభ్యుడు ఇంతియాజ్‌లాల, ఎంపిపి కుమ్ర తిరుమల, వైస్ ఎంపిపి చిర్లె లక్ష్మణ్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు ఉన్నారు.

## విద్యార్థులకు అల్పాహారం అందించడం అభినందనీయం

**.. జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు**

కాగజ్‌నగర్‌రూరల్,(ప్రభాతవార్త) :



విద్యార్థులకు అల్పాహారం అందించడం అభినందనీయమని జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. బుధవారం మండలంలోని జడ్పిఎస్ఎస్ రాస్పల్లి పాఠశాలలో సర్పంచ్ బొమ్మెళ్ల పద్మ కిషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయ సహకారాలతో విద్యార్థులకు ప్రతీ రోజు అల్పాహారంను ప్రారంభించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు సాధించడానికి బలమైన ఆహారం ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రతీ గ్రామంలోని పాఠశాలల్లోని విద్యార్థులకు గ్రామ పెద్దలు వివిధ కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాస్పల్లికు గణిత శాస్త్ర ప్రయోగశాల ఏర్పాటుకు కృషిచేస్తాని ఈ సందర్భంగా తెలిపారు. విద్యార్థులకు ఏ అవసరం వచ్చినా సంప్రదిస్తే సహకరిస్తామని అన్నారు. ఈ సంవత్సరం పదో తరగతిలో వందశాతం ఫలితాలతో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. అనంతరం జిల్లా విద్యాధికారి అశోక్ మాట్లాడుతూ జిల్లాలో పదో తరగతిలో వందశాతం ఫలితాలు సాధించి రాష్ట్రంలోనే మొదటి ఐదు వరుసలలో జిల్లాను నిలిపేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని అన్నారు. విద్యార్థులకు సాంఘీక శాస్త్ర టాలెంట్ టెస్ట్‌లో జిల్లా స్థాయిలో తృతీయ స్థానం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టియూ అధ్యక్షుడు ఏటుకూరి శ్రీనివాస్, మండల పరిషత్ అధ్యక్షుడు బీపిరెడ్డి శంకర్, జిల్లా కోఆప్షన్ సభ్యులు సిద్దిక్, సర్పంచ్‌లు పవిత్ర ధన్‌రాజ్ లక్ష్మణ్, ఉపాధ్యాయులు తంగడిపల్లి రాజేష్, ఇందారపు ప్రకాష్, దివ్య శ్రీ, దెబ్బటి సత్యనారాయణ, రవికుమార్, మహిపాల్, గాయత్రి, ఉమేష్,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## షీటీం సేవలపై అవగాహన

కాగజ్‌నగర్‌టౌన్,(ప్రభాతవార్త) :

కుమ్రం భీం జిల్లా ఎస్పి కె.సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పి (అడ్మిన్)అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు షీటీం సేవల వినియోగంపై అవగాహన కల్పిస్తున్నట్లు షీటీం ఏఆర్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం పట్టణంలోని జడ్పిహెచ్ఎస్ (ఓల్డ్) తెలుగు, ఉర్దూ మీడియం పాఠశాలల్లో విద్యార్థులకు షీటీం పనితీరు, మహిళల అక్రమ రవాణా, హెల్ప్‌డెస్క్, బాల కార్మికులు, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వేధింపులు, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వేదింపులు లింగ సమానత్వం, తదితర వాటి గురించి మహిళలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళల భద్రత కోసమే షీటీం ఏర్పాటు చేయడం జరిగిందని, షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళలు అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని షీటీం నెం. 9346987215కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం కానిస్టేబుల్ రమా పాల్గొన్నారు.

## బహుజన రాజ్యంలోనే ప్రతి ఒక్కరికి న్యాయం

**...బీసి రిజర్వేషన్లను 50 శాతానికి పెంచాలని డిమాండ్**

**... రాబోయే ఎన్నికల్లో స్థానికేతలను తరుముదాం**

**... బీఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**

బెజ్జూర్,(ప్రభాతవార్త) :



బీఎస్పి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మహజన రాజ్యాధికార యాత్ర 163వ రోజు బెజ్జూర్ మండలంలో కొనసాగింది. పలు గ్రామాల్లో పర్యటించిన అనంతరం సుగులుపల్లిలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం చీఫ్ సెక్రటరి సోమేష్ కుమార్, ముఖ్యమంత్రి కేసిఆర్ కుమ్మక్కై ధరణి పోర్టల్ తెచ్చి భూముల రికార్డులన్నీ లేకుండా చేశారని, ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. ధరణి వల్ల రాష్ట్రంలో పేదల భూములన్నీ ఆక్రమణకు గురయ్యాయని, వీఆర్ఓ, వీఆర్ఏ ఉద్యోగులకు అన్యాయం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో లక్షల ఎకరాల భూమి అన్యాక్రాంతం కావడానికి పేదల భూముల్లో వెంచర్లు వేయడానికి కారణం ముఖ్యమంత్రి, చీఫ్ సెక్రటరీలే కారణమని పేర్కొన్నారు. బీసిలకు అన్యాయం జరిగిందన్నారు. 52 శాతం ఉన్న బీసిలకు ప్రభుత్వాలు కేవలం 27 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పించి అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. బీసీల రిజర్వేషన్లు 50 శాతానికి పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. సిర్పూర్ నియోజకవర్గంలో అరాచక పాలన కొనసాగుతుందన్నారు. నియోజకవర్గంలో నోటిఫైడ్ భూములు, పేదల భూములు ఆక్రమణకు గురవుతున్నాయని ఎమ్మెల్యే అనుచరులే అందుకు కారణమని ఆరోపించారు. ఎమ్మెల్యేకోనేరు కోనప్ప ఆంధ్రాకు చెందిన వారికే కాంట్రాక్టులు ఇచ్చి సంపద కట్టబెడుతున్నారని ఆరోపించారు. బియ్యం, గుట్కా, దందా చేస్తూ కోట్లు సంపాదిస్తున్నారని తెలిపారు. తెలంగాణవచ్చినా సిర్పూర్ నియోజకవర్గంలో ఆంధ్ర పెద్దనమే కొనసాగుతుందని అన్నారు. ఈ అరాచకాలన్ని కేసిఆర్, కేటిఆర్ కనుసన్నల్లోనే జరుగుతున్నాయని మండి పడ్డారు. తెలంగాణ ప్రాంత వనరులు దోచుకొని ఆంధ్ర వాళ్లు కోట్లు సంపాదిస్తున్నారని తెలిపారు. అందుకే రాబోయే ఎన్నికల్లో కోనేరు కోనప్పను ఓడించి కాళోజి చెప్పినట్లు ఆంధ్ర ప్రాంతం వరకు తరిమేస్తున్నామని ఆయన హెచ్చరించారు. ఈ రోజు యాత్ర నాగుల్వాయి, మర్డిడి, సలుగుపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సిడం గణపతి, నియోజకవర్గ ఇంచార్జి అర్షద్ హుస్సేన్, నియోజకవర్గ అధ్యక్షులు రాంప్రసాద్, నియోజకవర్గ నాయకులు దుర్గం ప్రవీణ్, మహిళా నాయకురాలు జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్టులకు దళిత బంధు అమలు చేస్తాం

- రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని దళిత జర్నలిస్టులందరికీ దళిత బంధు పథకం అమలు చేస్తామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. బుధవారం పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో కంటి వెలుగు కార్యక్రమంపై ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు పథకంలో దళిత జర్నలిస్టులకు అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో, జిల్లాలో అనేక ఏళ్లుగా వివిధ పత్రికల్లో దళిత జర్నలిస్టులు పని చేస్తూ ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారని, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టుల అసోసియేషన్ నాయకులు మంత్రికి వివరించారు. జిల్లాలో సుమారు 60 మంది వరకు దళిత జర్నలిస్టులు ఉన్నారని, పెద్దపల్లి నియోజక వర్గంలో 18 మంది వరకు ఉన్నారని, వారందరికీ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు పథకం అమలు చేసేందుకు తమ వంతుగా సహకారం అందించాలని మంత్రికి విన్నవించారు. అందుకు మంత్రి కొప్పుల ఈశ్వర్ సానుకూలంగా స్పందించి దళిత జర్నలిస్టులందరికీ దళిత బంధు పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తమ సొంత నియోజక వర్గమైన ధర్మపురి నియోజక వర్గంలో దళిత జర్నలిస్టులందరికీ దళిత బంధు యూనిట్లు మంజూరు చేస్తామని తెలిపారు. పెద్దపల్లి నియోజక వర్గంలో కూడా దళిత జర్నలిస్టులందరికీ దళిత బంధు యూనిట్లు మంజూరు చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి ఆదేశించారు. అందుకు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సానుకూలంగా స్పందించి దళిత జర్నలిస్టులందరికీ తప్పకుండా దళిత బంధు యూనిట్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. వినతి అందించిన వారిలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుర్గం నగేష్ పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన సింగరేణి ఆర్జీ I జీఎం



**గోదావరిఖని, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణను బుధవారం కలెక్టరేట్‌లో సింగరేణి ఆర్జీ 1 జీఎం కల్వల నారాయణ కలిశారు. ఆర్జీ 1 పరిధిలోని జీడికె 11వ గని పనుల పురోగతి, బొగ్గు ఉత్పత్తికి అంతరాయం లేకుండా చందనాపూర్ ఎస్సీ కాలనీ గ్రామం ఖాళీ చేయించడం గురించి, సుందిళ్ల గ్రామ భూముల విషయాలపై కలెక్టర్‌తో జీఎం చర్చించారు. దీనికి సానుకూలంగా కలెక్టర్ స్పందించారని జీఎం తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు జీఎం చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నర్సింహమూర్తి, ఎస్టేట్స్ మేనేజర్ బాలసుబ్రహ్మణ్యం, ఇన్‌చార్జి సెక్యూరిటీ అధికారి ఆంజనేయప్రసాద్, సర్వే అధికారి రవీందర్ తదితరులున్నారు.

# విద్యార్థులకు పౌష్టికాహారం అందించకపోతే చర్యలు

- మరిమడ్ల ఏకలవ్య కళాశాల తనిఖీ - జిల్లా రవాణాశాఖ అధికారి కొండల్‌రావు





కోనరావుపేట,ప్రభాతవార్త: విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణాశాఖ అధికారి, మండల ప్రత్యేకాధికారి కొండల్‌రావు అన్నారు. బుధవారం కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలోని ఏకలవ్య గురుకుల ఆశ్రమ కళాశాలను తహసీల్దార్ నరేందర్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని, తాజాగా ఉండే కూరగాయలు, పప్పు దినుసులు ఎప్పటికప్పుడు ఉండేలా చూసుకోవాలన్నారు. మంచి భోజనం అందించినప్పుడే విద్యార్థులు ఆరోగ్యం ఉండడంతో పాటు ఉన్నతంగా చదువుల్లో రాణించగలరని అన్నారు. ప్యూరీఫైడ్ వాటర్‌ను అందించడంతో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలు కల్పనలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. హాస్టల్‌లో అన్ని వసతులను సమకూర్చాలనీ, ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకవస్తే వెంటనే స్పందించి,దానిని పరిష్కరిస్తామన్నారు. అనంతరం భోజనశాలలో ఉన్న సరుకులను పరిశీలించారు. విద్యార్థులు తీసుకునే భోజనం పరిశీలించడంతో పాటు విద్యార్థులు తీసుకునే భోజనం చేశారు. ఎప్పటికి విద్యార్థులకు మంచి ఆహారం అందించాలనీ కొండల్‌రావు కళాశాల ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ నరేందర్, ప్రిన్సిపాల్ భాస్కర్,స్థానికులు ఉన్నారు.

# సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండల కేంద్రంలో గల ఎస్సీ సాంఘీక సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా మత్స్యశాఖ అధికారి(ప్రత్యేక అధికారి) శివ ప్రసాద్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం చందుర్తి సంక్షేమ వసతి గృహానికి ప్రత్యేక అధికారిని నియమించగా శివప్రసాద్ సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేశారు. హాస్టల్లో విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం, భోజనం, వంట సామాగ్రిని పరిశీలించారు. చందుర్తి సంక్షేమ వసతి గృహం అద్దె భవనం కొనసాగుతుండగా శిథిలావస్థకు చేరడంతో మరో భవనంలోకి మార్చాలని వార్డెన్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ రవీంద్రస్వామి తదితరులు ఉన్నారు.

## అల్ప అక్షరాలు... అనంత భావాలు... అలిశెట్టి రచనలు

- అడిషనల్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** కళాశ్రీ సాహితీ వేదిక జగిత్యాల అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో స్వర్గీయ అలిశెట్టి ప్రభాకర్ జయంతి,వర్ధంతి,తెలంగాణ అలిశెట్టి సాహిత్య పురస్కారం కార్యక్రమం స్థానిక శివసాయి రెసిడెన్సీలో బుధవారం ఘనంగా నిర్వహించారు.అలిశెట్టి చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం వహించి నివాళులు అర్పించారు.అడిషనల్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లు మాట్లాడుతూ అల్ప అక్షరాలు అనంత భావాలు అలిశెట్టి రచనలు అని,ముందు తరాలకు ఆయన సాహిత్యం ఆదర్శం అని కొనియాడారు.నాకు పురస్కారం రావడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయి అలిశెట్టి సాహిత్య పురస్కారాలు హైదరాబాద్‌కు చెందిన పోపూరి మాధవి లత,నందిమల్ల మాధవి శ్రీనివాస్,కొడిమ్యాలకు చెందిన మల్లారపు రాజు,మెటుపల్లికి చెందిన వాసాల శరత్ చంద్రకు వేద పండితుల ఆశిర్వచనం, శాలువా, తలపాగ, మెమెంటోలతో ఘనంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, మాడిశెట్టి గోపాల్,ఏవిఎన్ రాజు,అలిశెట్టి సంగ్రాం,మద్దెల సరోజన, అయిత అనిత, వంగ గీతారెడ్డి,అన్నవరం దేవేందర్,నంది శ్రీనివాస్, టివి సూర్యం, సిరిసిల్ల శ్రీనివాస్,కృపాదానం,ఒడెల గంగాధర్, ఆకుబత్తిని శ్రీనివాస్, రుద్రంగి గోపాల్ కృష్ణ,లక్కారాజు శ్రీలక్ష్మి,రుద్రంగి కమల తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- బస్టాండ్ ప్రాంతంలో ట్రాఫిక్ బూత్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే



**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ కంట్రోల్ బూత్‌ను ఎస్పీ రాహుల్ హెగ్డే బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాజన్న దర్శనం కోసం నిత్యం వేలాది మంది భక్తులు వాహనాలు వేములవాడకు వస్తుంటారని వాటిని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. లీట్స్ ఫేస్ కంపెనీ సహకారంతో ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాఫిక్‌బూత్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టణానికి నిత్యం భక్తులు వస్తుంటారని, ఆటోవాలాలు మర్యాదగా ప్రవర్తించాలని, ఏమైనా ఫిర్యాదులు వస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్టాండ్ ప్రాంతంలో పోలీసు సంబంధిత సమస్యలు ఉన్నా ఇతర సమస్యలు ఉన్నా ప్రజలు, ప్రయాణికులు బస్టాండ్ ప్రాంతంలో ఉన్న ట్రాఫిక్ కంట్రోల్ బూత్‌ను సంప్రదించవచ్చన్నారు. జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణకై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని సూచించారు. ప్రతిఒక్కరూ రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసుశాఖకు సహకరించాలని కోరారు. వాహనదారులు తమ వాహనాలపై ఉన్న ట్రాఫిక్ ఈ-చాలన్లు సకాలంలో చెల్లించాలని కోరారు. మూడు కంటే ఎక్కువగా ట్రాఫిక్ ఈ-చాలన్లు పెండింగ్‌లో ఉన్న వాహనదారులు సకాలంలో తమ వాహన చలాన్లు చెల్లించని పక్షంలో సదరు వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. డీఎస్పీ నాగేంద్రచారి, సిఐలు వెంకటేష్, భన్సీలాల్, ఎస్ఐలు వెంకటరాజం, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## మోడల్ స్కూల్‌లో ఆన్‌లైన్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

**తంగళ్లపల్లి, ప్రభాతవార్త:** తంగళ్లపల్లి మండలం మండేపల్లి మోడల్ స్కూల్‌లో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు 2023-2024 సంవత్సరానికి గాను ఆన్‌లైన్‌లో ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల అయినట్లు ప్రిన్సిపాల్ మేడిపల్లి రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తంగళ్లపల్లి మండలం సిరిసిల్ల మండల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 6వ తరగతిలో 100 సీట్లు, ఏడు నుండి పదవ తరగతిలో బ్యాక్‌లాగ్ సీట్లకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు తెలంగాణఎంఎస్.సిజిజి.గౌట్.ఇన్ వెబ్‌సైట్‌లో ఈ నెల 10వ తేదీ నుండి ఫిబ్రవరి 15వ తేదీలోపు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. జనరల్ విద్యార్థులకు 200, ఎస్సీ ఎస్టీ, బీసీ పిహెచ్‌సి, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు 125 రూపాయలు చెల్లించాలన్నారు. ఏప్రిల్ 8వ తేదీన హాల్ టికెట్లు డౌన్‌లోడ్, ఏప్రిల్ 16 ఆదివారం నాడు 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు, 7 నుండి 10వ తరగతి వారికి 2 నుండి 4 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు.